కొరడా

1-1-71 | 20 పేజీలు | 50 పైసలు

★ అయ్యా! అదుర్తిగారూ! ఒక్క మాట!

★ నాలాగే నా పాప కాకూడదు—విజయ!

★ ఇండికేట్ల సోషలిజం : ఎడిటోరియల్

★ తాజావార్తలు: కార్టూన్స్: జవాబులు ఎన్నో!



వార్తలు-విశేషాలు

"బంగారు తల్లి"

సినిమాలు తీయటమన్నది చాలా సహజమైన విషయం. కాని సృజనాత్మకంగా చరిత్రలో పదికాలాలు నిలిచేలా 'సినిమా' తీయటం అసాధారణం. ఈ రెండవ కోవకు చెందినదే బాబూ పిక్చర్స్ 'బంగారు తల్లి.'

కీర్తిశేషులు మెహబూబ్ ఖాన్ 'మదర్ యిండియా' రూపొందించటానికి ఐదు సంవత్సరాల కాలాన్ని వినియోగించారు.

ఆనాటి 'మదర్ ఇండియా' కు ఏమాత్రం తీసిపోకుండా కథలోను కధనంలోను కన్నులపండువగా తెలుగులో శ్రీయుతులు సి. హరిబాబు, ఎస్. శేషగిరిరావు గారలు "బంగారు తల్లి" నిర్మిస్తున్నారు. భారీ ఎత్తున విశేషమైన వ్యయప్రయాసలతో నిర్మించబడుతున్న యీ చిత్రంలో అఖిలభారత ఖ్యాతినార్జించిన దర్శకులు శ్రీ చాణక్య తమ బహుముఖ ప్రజ్ఞను వెల్లడిచేస్తున్నారు.

"బంగారు తల్లి" ఒక కమనీయ గాథ. నాటికీ నేటికీ రేపటికీ భారతీయతను వెద జల్లుతూ భారతీయ ఔన్నత్యాన్ని విశద పరచే యీకథ ఒక తల్లి యిద్దరు బిడ్డల కథ. తల్లికి బిడ్డలు ముఖ్యం. బిడలకు తల్లి ప్రాణం. కాని పరిస్థితులు విషమిస్తే దేశంయొక్క గౌరవ ప్రతిష్ఠలు మంట గలిసే ప్రమాదం వస్తే దేశాన్నే బిడ్డల కన్న మిన్నగా భావించిన తల్లి—బంగారు తల్లి-అవుతుంది.

అతి సహజమైన పల్లెసీమల్లో ప్రకృతి రామణీయకత వెల్లివిరిసేలా తయారవుతున్న "బంగారుతల్లి" యీనాడు తుది మెరుగులు దిద్దుకొంటున్నది. చిత్రానికి కావలసిన పంటపైరులు అవసరమయిన పద్ధతుల్లో ప్రత్యేకంగా పెంచారు నిర్మాతలు. "ఎక్కడా 'రాజీ' అనేది లేకుండా కన్నుల కింపుగా మా చిత్రాన్ని నిర్మించుకొనగలిగినందుకు ఎంతో ఆనందంగా వుంది" అన్నారు నిర్మాత శ్రీ హరిబాబు.

ప్రతి తల్లికీ ప్రతి బిడ్డకూ మనసుకు హత్తుకునేలా అసభ్యశృంగారాలకు రవ్వంతయినా తావులేకుండా తయారవుతున్న యీ చిత్రం లక్ష్మీ ఫిలింస్ ద్వారా త్వరలోనే విడుదల అవుతుంది.

ముఖ్యపాత్రలలో జమున జగ్గయ్య నాగభూషణం శోభన్‌బాబు కృష్ణంరాజు వెన్నీరాడై నిర్మల బాలసరస్వతి తదితరులు నటిస్తున్నారు. నిర్మాతలు చేగొండి హరిబాబు నాచు శేషగిరిరావు.

దర్శకత్వం తాపీ చాణక్య. రచన పినిశెట్టి. కెమెరా కమల్ ఘోష్ సంగీతం ఎస్. రాజేశ్వరరావు నృత్యాలు వెంపటి సత్యం ఆర్ట్ వాలి అసోసియేట్ డైరెక్టర్ ఈరంకి శర్మ నిర్వహణ కృష్ణారావు.

బడేటి ఫిలిమ్స్ చిత్రం

తెలుగు చిత్రయుగంలో నూతన శకం ఆరంభమయింది. వినూత్న కథా విశిష్టత గల చిత్రాల కెప్పుడూ ప్రజాదరణ ఉంటుందని గ్రహించిన నిర్మాతలు శ్రీ బడేటి సత్యనారాయణ శ్రీ పుట్టా వెంకట్రావు. వీరు చదరంగం బాంధవ్యాలు చిత్రాల్లో కథా విశిష్టతనూ శిల్పాన్నీ కోకొల్లలుగా చూపించారనేది నిర్వివాదాంశం. ఈసారి యీ యిద్దరు ఉత్సాహవంతులైన నిర్మాతలు శ్రీ పి. గంగాధరరావుతో కలిసి—మహానటుడు శ్రీ యస్వీ రంగారావు పర్యవేక్షణలో యువదర్శకుడూ-సమర్థవంతుడైన శ్రీ కె. వి. నందనరావు దర్శకత్వాన బడేటి ఫిలిమ్స్ బేనర్‌లో వినూత్న కథా సంవిధానం గల నేర పరిశోధక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు మూడు వంతుల చిత్ర నిర్మాణం జరిగింది. 4 పాటలను రికార్డు చేసి 2 పాటలను పిక్చరైజ్ చేశారు.

అనేకమైన బరువూ, పరువైన పాత్రలకు జీవంపోసి — మకుటంలేని నట సామ్రాట్‌గా ప్రజల మెప్పులందుకుంటున్న మహానటుడు యస్వీ రంగారావు ఈ చిత్రంలో డిటెక్టివ్ జయరాం పాత్రను అమేయ ప్రతిభావిశేషాల్తో పోషిస్తున్నారు. ఈ పాత్ర చిత్రవిచిత్ర పోకడలతో అలరిస్తుందనడానికీ సన్నివేశమే చాలు!

అందాల చిలుకవంటి రజని (విజయ నిర్మల) పలుకులేని మొలకలా పార్కులో ఉండడం జూచి—నటసామ్రాట్ యస్వీ రంగారావు — "అంబ పలకవే-జగదంబ పలకవే! కనకదుర్గా పలుకు కంచికామాక్షీ పలుకవే! మా మూలు బుడబుక్కల వోణ్ణిగా తలవద్దు. అసలు విషయం వినక అవతలికి పోవద్దు. అంబపలకవే-జగదంబ పలకవే! అంటూ మాటలను గిలకరిస్తూ నవ్వును చిలకరించాడు.

"ఏఁమిటయ్యా నీ గోల?" అందా భామ.

"గోల కాదే బాల, ఇలలోని ధనలీల. దేవుడైనా సరే డబ్బుకే దాసు."

"అది మాకూ తెలుసు లేవయ్యా! ఇళ్ళ మీద పడకుండా ఇక్కడకొచ్చావే?"

"కన్నెర్ర చెయ్యకే కాంతా శిరోమణీ! లాటుకొట్టేస్తావు-లక్ష లొచ్చేస్తాయ్."

"అబ్బబ్బ తల పగిలిపోతోంది. నాన్‌సెన్స్."

"అంబని పలికిస్తా—జగదంబని పలికిస్తా-అంబ పలకవే జగదంబ పలకవే— కనకదుర్గా పలుకు."

"అబ్బబ్బ ఏఁవిటి నా వెంటపడ్డావ్?"

"నీ కోసమే వచ్చా—వినవే సీతాకోక చిలుకా-ఒక చిన్న మాట...."

"చిన్న మాటా లేదు పెద్దమాటాలేదు. నన్నొదిలి పెట్టావంటే నీకు పదిరూపాయలిస్తా."

"నన్ను కనిపెట్టి వుంటే నీకు పదిలక్షలిస్తా చూడు." అంటాడా మహానటుడు యస్వీ రంగారావు విజయనిర్మల మాటలకు ఏమాత్రం దొరక్కుండా.

ఎస్. వి. రంగారావు శోభన్‌బాబు ధూళిపాళ ప్రభాకరరెడ్డి రాజబాబు పి. జె. శర్మ భూసారపు కోళ్ళ సత్యం విజయ నిర్మల పుష్పకుమారి సురేఖ ప్రభృతులు నటిస్తున్న యీ చిత్రంలో రాజశ్రీ అతిథి నటిగా పాల్గొన్నది.

నవశక్తి యూనిట్ వ్రాసిన యీ నవీన కథకు విద్వాన్ కణ్వశ్రీ మాటలు. ఎస్. హనుమంతరావు సంగీతం.

"మాస్టర్ కిలాడీ" పూర్తయింది

శ్రీ చంద్రు సూర్యనారాయణ సమర్పించు "మాస్టర్ కిలాడి" త్వరలో విడుదలయ్యే చిత్రాలలో ఒకటి. ఆంధ్ర ప్రేక్షకులకు ఇదొక వినూత్నమైన కానుక. ఈ మధ్యనే శ్రీ వెంకటేశ్వర సినీటోన్‌లో ఒక బ్రహ్మాండమైన అత్యాధునికమైన డెన్‌సెట్ వేసి, అందులో 12 రోజులు నిర్విరామంగా షూటింగ్ చేశారు. ఇందులో రాధిక డాన్సు చిత్రీకరణ ప్రత్యేకించి ప్రశంసించ దగ్గది. ఈ డెన్‌సెట్‌లోనే అజాద్ పహిల్వాన్‌తో హీరో కృష్ణ ఫైట్, రాకెట్ డైమండ్ ఆపరేట్‌చేయు విధానము, డెన్‌సెట్ బ్లాస్టు అగుట మొదలగు రసవత్తర ఘట్టాలెన్నో చిత్రీకరించారు. ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి భారీ ఎత్తున నిర్మించిన యీ అధునికమైన డెన్‌సెట్ చూడటానికి ఎందరో నిర్మాతలు జర్నలిస్టులువచ్చి నిర్మాతల గణనీయమైన కృషిని ఎంతో శ్లాఘించారు. ఈ డెన్‌సెట్‌లో జరిగిన సన్నివేశాలన్నిటికీ కెమెరామేన్ దేవరాజుగారు రెండు కెమెరాలు ఉపయోగించారు.

ఈ చిత్రానికి దర్శకులు: యం. మల్లికార్జునరావు (గూఢచారి 116 ఫేమ్) రచన: విశ్వప్రసాద్; సంగీతం: సత్యం (రౌడీ రాణిఫేమ్). చాయ: దేవరాజ్; పాటలు: శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, సి, నారాయణ రెడ్డి, దాశరథి, అసోసియేట్: యస్. వి. కృష్ణరావు ప్రొడక్షన్: కె. యం. నాయుడు, నిర్మాత: జె. ఎం. కృష్ణంరాజు.

ప్రధాన పాత్రలలో కృష్ణ త్యాగరాజు ప్రభాకరరెడ్డి ముక్కామల కె. వి. చలం రావు గోపాలరావు బోణం ఆంజనేయులు మిష్టర్ మద్రాసు విజయనిర్మల జయకుమారి రాధిక సచ్చు యూన్నీ స్నేహప్రభ మొదలగువారు కనిపిస్తారు.

కళారాధన నృత్య ప్రదర్శనలు

మద్రాసు ఇంపీరియల్ హోటల్ ఎయిర్ కండిషన్డు థియేటరులో 13—12—70 సాయంత్రం కుమారి విజయలక్ష్మి కుమారి నాగసురేఖల నృత్య ప్రదర్శనలు జరిగాయి. సహజంగా నర్తకి పలువురి అభిమానాన్ని సాధించు కోవాలంటే అందుకు విద్యా ప్రావీణ్యంతోబాటు సర్వాంగ సౌందర్యం కూడా అవసరం. మొదటి దానికి రెండోది జతపడి నప్పుడే నృత్యం నయనానందకరంగా వుంటుంది సదస్యులకు. పై కుమారీమణులు రెండవ అయిటంలో కొంచెం వీగిపోయినా నృత్యంలో ఆ విషయాన్ని మరపింప జేశారంటే నిజంగా ధన్యులు అని చెప్పాలి. నాగసురేఖ కూచిపూడి సాంప్రదాయపు పూజడాన్సు బ్రహ్మాంజలి జతిస్వరం వగైరా అతి వైభవంగా అభినయించింది. విశ్వనాధవారి "పసిరిక" గుర్తుకు వచ్చింది! జానపదాల్లో కుమారి విజయలక్ష్మి బాగా స్కోర్‌చేసింది. ఈమె "నిను చేర మనసాయెరా" ఒక ప్రత్యేకతను సాధించుకుంది. ప్రసిద్ధ నర్తకి కుమారి యడవల్లి రమ నర్తకీమణులను మనసారా ఆశీర్వదించింది. రమను కళారాధన సమితి ఆర్గనైజరు శ్రీమతి కె. రాజేశ్వరి సత్కరించారు.



కుమారి విజయలక్ష్మి



కుమారి నాగసురేఖ

శ్రీ భావనారాయణ ప్రయోజనాత్మకం

శ్రీ ఎస్. భావనారాయణ ప్రయోజనాత్మకం అనదగిన ఒక చక్కని పిల్లల గాధను తెరకెక్కిస్తున్నారు. పిల్లలతోబాటు పెద్దలుకూడా యిందులో నటిస్తున్నారు. శ్రీ జగ్గయ్య నాగభూషణం హరనాథ్ కృష్ణంరాజు అల్లు రామలింగయ్య గుమ్మడి మిక్కిలినేని రాజబాబు సూర్యకాంతం విజయనిర్మల జ్యోతిలక్ష్మివగైరా అందరూ యిందులో వుంటారు. ఆంధ్ర దేశంనుంచి ముగ్గురు మెరికల్లాటి బాలనటుల్ని సెలక్టు చేశారు. త్వరలో సెట్స్‌కు వెడుతోంది చిత్రం.

పరాజయం పొందితే "యిది నా ఆఖరు చిత్రం" అన్నారు శ్రీ భావనారాయణ నవ్వుతూ.

సెక్సు వేషాలకు స్వస్తి వాచకం

జ్యోతిలక్ష్మి విజయలలితల నిర్ణయం

క్రమంగా మనకు తెరమీద విజయలలిత జ్యోతిలక్ష్మి కనుపించరు.

కనుపించరు అంటే అర్థం రిటైర్ అవుతున్నారనిగాని నటించరనిగాని కాదు.

ఇంతవరకూ మనకు యిద్దరూ సెక్సు కావలసిన పాత్రల్లోనూ దుష్టపాత్రల్లోనూ ఎక్కువగా కనుపించారు. తొడల సుందరీ మణులుగా ప్రసిద్ధి కెక్కారు.

రతిరహస్యాన్ని సూచించే విధంగా ముందుకూ వెనక్కూ జర్కులూ మగ వాళ్ళ ఒళ్ళు జలదరింపజేసే అంగాంగ విన్యాసాలూ వారి సొత్తులుగా భాసించారు.

ఇకముందు క్రమంగా వారు అట్టి పాత్రల్లో కనుపించరని చెప్పడమే యిక్కడ ఉద్దేశం.

అంటే సెన్సారు వాళ్ళు వాళ్ళని వెండి తెరనుంచి కంప్లీటు సెన్సారు చేశారని కూడా కాదు అర్థం. ఆ సమర్థత సెన్సారు వాళ్ళకి లేదని ఏనాడో తేలిపోయింది.

పచ్చి బూతు శృంగారం సమాజంలో చాలామంది కోరికగా మారిపోయింది రాను రాను. నిజ జీవితాల్లో నాలుగ్గోడల మధ్యా భార్యల్లో కనిపించనిదేదో చాలా మంది మగవాళ్ళకి (ప్రేక్షకులకు) యీ యిద్దరు తారల ద్వారా తెరమీద లభ్యమౌతోంది. యింతవరకూ ప్రేక్షకుల అభిరుచీ అట్టి చిత్రాల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతూ వచ్చాయి.

విజయలలితా జ్యోతిలక్ష్మిలపై ప్రేక్షకుల శృంగారారాధన పెరిగినకొద్దీ వారికి ఫీల్డులో మార్కెట్టు పెరిగింది. ఒక్క డాన్సుకు అయిదారు వేలుపుచ్చుకుంటూన్న స్థితికి వచ్చారు. పుచ్చుకుంటున్నారు.

ఎలాగైనా సరే ఆ యిద్దర్లో ఎవరో ఒకరుగాని యిద్దరూగాని తమ చిత్రంలో లేకపోతే ఆ చిత్రం బాగా పోదనేంత నమ్మకానికి నిర్మాతలందరూ- మహామహులతో సహా-దిగజారిపోయారు.

చివరికి విజయలలితగాని జ్యోతిలక్ష్మి గాని దొరకనివాళ్ళు అదే పంథాలో ప్రెజెంటు చెయ్యడానికిగాను మరో కిస్ మిస్‌నో డిస్ మిస్‌నో జయకుమారినో విజయకుమారినో విజయశ్రీనో రతిశ్రీనో వెతుక్కుంటున్నారు. తెస్తున్నారు. వేస్తున్నారు. అలా "యిమిటేషన్" జ్యోతిలక్ష్మిలూ విజయలలితలూ యిప్పటికే మరో నలుగురు వచ్చారు.

వచ్చారేగాని ఎవరిలోనూ ఆ స్పీడు లేదు. ఆ జర్కులూ లేవు. ఆ తొడల పిటపిటలూ వక్షోజాల బుసబుసలూ రతి పారవశ్యాన్ని సూచించే ఉచ్ఛ్వాస నిశ్వాసాలూ ఎవరిలోనూ కనుపించలేదు. నామ్‌-కే-వాస్తే తొడలు చూపించామన్న నిర్మాతల భ్రమ తప్పితే వారి "ఘట్టాలు"రాను రాను బోరుగా పేలవంగా నీరసంగా తయారైనాయి.

నిర్మాతల ప్రైల్స్ యీ విధంగా భగ్నమయాయి. ఉల్లి మల్లికాబోదు అనుకున్నారు. మరింత పెరిగింది విజయలలిత డిమాండూ జ్యోతిలక్ష్మి డిమాండూ.

వీళ్ళకి సిగ్గులేదా? అన్నారు నీతులు చెప్పే ప్రేక్షకులు. పరిశ్రమ దిగజారిపోయింది అన్నారు కురు వృద్ధుల్లాటి నిర్మాతలు.

కాని వాస్తవానికి నీతులు చెప్పేవాళ్ళ కంటె దిగజారిపోయిన వాళ్లకంటె ఈ ఇద్దరికే ఎక్కువ నీతివుందేమో అనిపించింది ఇటీవల.అనిపిస్తోంది.వాళ్ళ నిర్ణయం వింటే ప్రేక్షకులకూ అనిపిస్తుంది.

"నేనిక ముందు ఈనగ్న ప్రదర్శనలూ సెక్సు పాత్రలూ చెయ్యను"అని నిర్ణయం తీసుకుంది జ్యోతిలక్ష్మి యిటీవల. తెలుగు నిర్మాత లెందరో యిటీవల మరీ బలవంతం చేస్తున్నారు వెళ్ళి. "ఇప్పుడున్నవి పూర్తి చేస్తాను గాని యికముందు ఒప్పుకునేది లేదు" అంటోంది ఆమె. ఆమె కిప్పుడు తమిళంలో హీరోయిన్ గిరాకీ వచ్చింది. యం. జి. ఆర్. సపోర్టు లభించిందట. ఇంకా ఎందుకీ సిగ్గుమాలిన వేషాలు అనుకుందట. నీతి కాదూ?

అలాగే విజయలలిత కూడా. హీరోయిన్ కావాలని ఎన్నాళ్ళ నుంచో ఆమె కోరిక. తప్పుదార్లో పడేసింది పరిశ్రమ. "రౌడీ రాణి" కొంతలో కొంత ఆమె కోరిక తీర్చింది. హీరోయిన్ పాత్రల్లాటివి మూడు నాలుగు వచ్చాయి. ఇంతకంటె మంచి పాత్రలకోసం ఎదురు చూస్తోంది. వస్తాయి. "ఇంకానా యీ సెక్సు వేషాలు- యిక వేసేది లేదు" అనుకుంటోంది. ఆత్మీయుల దగ్గర అంటోంది. చాలు. అది నీతి కాదూ!

ఎవరికైతే నీతి లేదనుకున్నారో (కొందరు) వాళ్ళే తమకు తాము సెన్సారు చేసుకుకుంటున్నా రిప్పుడు. కనుక యిక ముందు తెరమీద మామూలు విజయలలితా మామూలు జ్యోతిలక్ష్మి కనుపించరు— యిప్పుడున్న చిత్రాల్లో తప్ప!



పై భాగాల్లో కంటె క్రింది భాగాల్లో ఝుమాయించి ఆకర్షించింది కుమారి శకుంతల "దోపిడీ"లో. జగ్గయ్య కథకు బలమైతే ఈమె కళ్ళకు పదును సమకూర్చి పెట్టింది ప్రేక్షకులకు. చూడ దగిన చిన్నారి!

హరికృష్ణ ఫిలిమ్స్

లోగడ 'మెరుపు వీరుడు' దర్శకత్వం చేసిన శ్రీయుతులు బి. హరినారాయణ దర్శక సారధ్యంలో హరి కృష్ణా ఫిలిమ్స నిర్మాత శ్రీ బి. వి. కృష్ణమూర్తి,(బి.ఏ.) దేశంలో జరుగుతున్న అరాజకాలను నిర్మూలించే స్థాయిలో ఒక డిటెక్టివ్ సస్పెన్స్ త్రిల్లర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆంధ్రుల అభిమాన డిటెక్టివ్ సస్పెన్స్ నవలా రచయిత శ్రీ కొమ్మూరి సాంబశివరావు యిటు ప్రేక్షక రంగానికి అటు చలన చిత్ర రంగానికి రచయితగా పరిచయం కావటం ఒక ప్రత్యేకాకర్షణ వీరు వ్రాసిన "పట్టుకొంటే లక్ష" కథ మూలాధారమే ఈ చిత్ర కథ.

ఈనెల 7వ తేదీన విజయా గార్డెన్స్‌లో సంగీత దర్శకులు పద్మశ్రీ ఘంటసాల ఆధ్వర్యంలో దాశరథి వ్రాసిన "ఉలికిపడతా వేలా-బెదిరి పోతావేలా-నీతోడై వుంటాను" అనే పాటను గాన కోకిల జానకి పాడగా రికార్డు చేయబడింది. విజయదశమి రోజున పూజతో భరణీ స్టుడియోలో షూటింగు ప్రారంభమైనది. ఆ రోజున చిత్ర పరిశ్రమలో పలువురు ప్రముఖులు విచ్చేసిరి. ఈ షూటింగు నిర్విరామంగా కొనసాగుతోంది.

కృష్ణ, నాగభూషణం, సత్యనారాయణ ధూళిపాళ, పి. జె. శర్మ, కె. వి. నాగేశ్వర రావు (ఇల్లాలు) విజయలలిత, విజయ చంద్రిక, సంధ్యారాణి మొదలగు నటీనటుల తోపాటు (మరో ప్రపంచం ఫేమ్ సలీమాను ఒక ముఖ్యపాత్ర ద్వారా పరిచయం చేస్తూ మరో యిద్దరు నూతన నటులను పరిచయం చేయుట ఈ సంస్థ ప్రత్యేకత. దర్శకత్వం- కూర్పు బి. హరి నారాయణ. కథ మాటలు కొమ్మూరి. సంగీతం ఘంటసాల. ప్రొడక్షన్—ఎగ్జిక్యూటివ్ బి. సుబ్బారావు. నిర్మాత శ్రీ బి. వి. కృష్ణమూర్తి (బి.ఏ.)

వి. యం. ఆర్. పిక్చర్స్

"బస్తీ బడాయి"

శ్రీ వడ్డి చంటిబాబు కె. అయ్యన్న నిర్మాతలుగా వి. ఎమ్. ఆర్. పిక్చర్స్ బేనర్‌మీద ఒక క్రెయిమ్ చిత్రంలాటి సుందర సాంఘికం నిర్మిస్తున్నారు. శ్రీ చంటి బాబు మాజీ ఆంధ్ర శాసన సభ్యులు శ్రీ వడ్డి ముత్యాలరావు సోదరులు. ఆ పేరిటనే సంస్థను నెలకొల్పుకున్నారు. త్వరలో సెట్స్‌మీద వెళ్ళనున్న యీ చిత్రం పేరు "బస్తీ బడాయి". దర్శకులు శ్రీ కె. వి. నందనరావు.

డియర్ రీడర్;

సిండికేట్ల దుష్ప్రవృత్తినిగురించీ దుర్భావాలగురించీ దురాలోచనలగురించీ ఇండికేట్ యిందిరాగాంధీ బాహాటంగా బయలుపెట్టినప్పుడూ బయటపడ్డప్పుడూ చప్పట్లుకొట్టాం.

ఆవిడ సోషలిజంగురించి మాట్లాడినప్పుడల్లా "ఆహా! దేశం ఎంతటి అదృష్టానికి నోచుకోబోతున్నది?" అని ఉవ్విళ్ళూరాం.

సోషలిజానికి నాందిగా బేంకులు జాతీయం చేస్తున్నానన్నప్పుడూ చేసేసినప్పుడూ కేరింతలు కొట్టాం.

హేమాహేమీలను త్రోసి రాజని గిరిగార్ని ప్రెసిడెంటుగా నిలబెట్టి గెలిపించినప్పుడు మహామేధావి అన్నాం.

సోషలిజంలో సెకండ్ స్టెప్పా అన్నట్టుగా రాజభరణాల్ని రద్దు చేస్తున్నాను అంటే ఓహో అన్నాం.

అన్నీ అన్నాం.

ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. పెంచుకున్నాం. చివరికి యీ రెండేళ్ళలోనూ యిప్పటికొచ్చిన సోషలిజం ఏమిటి?

ఏం మారింది దేశం? ఎంత మారింది?

రిక్షావాళ్ళకి అయిదేసి వందలిప్పించిందట బేంకులనుంచి. వ్యవసాయదార్లకేదో కొంత కొంత యిమ్మంటోందిట. ఎన్నికలొస్తున్నాయి గనుక యివి ఆవిడకూ. ఆవిడ యిండికేటుకూ కొంత ఉపకరించవచ్చు.

కాని దేశం అంటే వ్యవసాయదార్లూ రిక్షావాళ్ళేనా? వేరే దేశం ఏదీ లేదా?

పోనీ అలాగే అనుకుందాం—రిక్షావాళ్ళ టైర్లు అరిగిపోయాయనీ వూచలు విరిగిపోయాయనీ మరో ఐదేసివందలు కావాలనీ అంటున్నారని అప్పుడే వ్యాఖ్యలు! వ్యవసాయదార్లకుమాత్రం యిబ్బంది తీరిపోగా మళ్ళీమళ్ళీ అవసరాలు రావా? అందునా ఎన్నికలకు ముందురోజులాయె యివి! ఇవ్వదలిచింది మళ్ళీమళ్ళీ అడిగితే యివ్వకపోతే ప్రజల్లో విశ్వాసం ఎలా వుంటుంది? ఎలా వస్తుంది?

వెనకటికి ఓ ముష్టివాడు వుండేవాడట. వాడికి రోజూ ఒకావిడ ధర్మం చేస్తూ వుండేదట. మరొకావిడ ఎప్పుడూ ఏమీ విదిపేది కాదట. ఒకరోజున యింట్లో లేక రోజూపెట్టే ఆవిడకూడా పెట్టలేదట. దాంతో ఆ ముష్టివాడు "ఎప్పుడూ పెట్టని తల్లి ఎలాగూ పెట్టలేదు. రోజూపెట్టే ముండకూడా పెట్టలేదు" అని తిట్టి పోయాడట! ప్రస్తుతం యిందిరాగాంధీ చేస్తున్న దానధర్మాలకు అంతకన్న విలువ లభిస్తుందనుకోలేం!

ఆనాడు యిందిరాగాంధీ అంతంత కబుర్లు చెప్పాక యీనాటికీ దేశంలోని సామాన్యుడికి ఒరిగిందేమీ లేదు. నానాటికీ సామాన్యుడి బ్రతుకూ చిన్న వ్యాపారస్తుల బ్రతుకులూ చితికిపోయాయి.

పూర్వం బేంకులు చిన్న వ్యాపారస్తులకు ఓవర్‌డ్రాఫ్టులు యిచ్చేవి. చెక్కులు పర్చేజ్ చేసేవి. బేంకు ఉద్యోగులు సౌజన్యంతో వ్యవహరించేవారు. ఇప్పుడవేమీ లేవు. విజయవాడ చెక్కు ఒకటి మద్రాసు బేంకులో కడితే అది కేష్ అయి తిరిగి పదిహేను రోజులకే వస్తుందో నెలకే వస్తుందో దిక్కులేదు! అనేకచోట్ల ఉద్యోగుల్లో రెక్లెస్‌నెస్ వచ్చింది. బాధ్యతా సౌజన్యం పోయాయి!

ఇదీ బ్యాంకుల నేషనలైజేషన్‌లో సామాన్యుడికి ఒనగూడిన లబ్ధి!

సోషలిజం సంగతి దేవుడెరుగు—యిండికేట్లూ సిండికేట్లూ కలిసివున్న నాడు వున్న సుఖంకూడా రానురాను ప్రజలకు మృగ్యమైంది.

ఆవిడా సోషలిజం తేవద్దు—వీళ్ళూ సోషలిజం తేవద్దు—పూర్వంలా కలిసుండి ఆ మాత్రం ముద్దయినా మాకు దక్కనిస్తే చాలు అనే స్థితికి వచ్చారీనాడు సామాన్య ప్రజలు!

బ్రతుకు గడవని బూటకపు సోషలిజం కంటె రోజుకోపూటైనా "కూలి ముద్ద" లభించే కేపిటలిజమే మెరుగన్న నగ్నసత్యం యిప్పటికే బయట పడుతోంది. పూర్తిగా బైటపడ్డాక సోషలిజం గురించి నిజంగా సోషలిష్టే వచ్చి చెప్పినా నమ్మరింక ప్రజలు!

ధగద్ధగాయతమణి స్తంభోన్నతాంతఃపురాల్లో కులికే సోకాల్డ్ సోషలిష్టులూ ప్రజా ప్రతినిధులూ సోషలిజం పేరుతో యింకా కొంతకాలం ప్రజల్నీ దేశాన్నీ మోసం చెయ్యొచ్చు—తప్పితే ఎల్లకాలం చెయ్యలేరు.

ఇప్పుడు సిండికేటు నాయకులకు వచ్చిన స్థితే పట్టినగతే రేపు సోకాల్డ్ సోషలిష్టు యిందిరాగాంధీకీ ఆమె అనుయాయులకూ పట్టడంలో ఆశ్చర్యం వుండదు—యిలాగే యీ సోషలిజం నాటకం యింకా కొంతకాలం ఆడితే!

ఏది ఏమైనా అయిదు రూపాయలకో అవసరాలు తీరడానికో ఓటువేసే అజ్ఞానం ప్రజల్లో పోయేంతవరకూ యీ దేశం బాగుపడదు!

మళ్ళీ ఎన్నికలొస్తాయనుకుంటున్నారు గనుక యీ నాలుగుమాటలూ వ్రాయాలనిపించింది. అంతే.

—ఎడిటర్.



ఒంటిమీద గుడ్డ కంటె ఒళ్ళు చూపించడమే ముఖ్యం యీ రోజుల్లో ఆడపిల్లకు. వివిధమైన భాగాల్ని గుడ్డ లేనట్టు యిలా "బడ్జెట్"లో చూపిస్తారు. తీరా ఎవరేనా వెంటబడితే "అదిగో ఆపోకిరీ నా వెంటబడుతున్నాడు" అని కంప్లయింటు చేస్తారు. పాపం అనిత అలాటిది కాదు—తనే ప్రేక్షకుల వెంటబడుతున్నది ఈ డ్రెస్‌లో—"దోస్త్"లో.

మార్చిలో మిడతంభొట్లు

శ్రీ పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళి ప్రొడక్షన్స్‌వారి "జాతకరత్న—మిడతంభొట్లు" చిత్రం తెలుగు, కన్నడ భాషలలో ఒకే పర్యాయంగా రూపొందుతోంది. మిడతంభొట్లు పాత్రను ప్రశంసనీయముగా పోషిస్తున్న శ్రీ పద్మనాభం. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే మరియు దర్శకత్వం బాధ్యతలను కూడా స్వీకరించి ప్రతిభావంతముగా నిర్వహిస్తున్నారు.

నూతన తారలు—లత భరణికుమార్ కథానాయిక కథానాయకుడు పాత్రల ద్వారా అశేష ఆంధ్ర ప్రజలకు పరిచయం కాబోతున్న ఈ హాస్య శృంగార వీరోచిత జానపద చిత్రంలో ఎస్. వి. రంగారావు రమణారెడ్డి జి. వరలక్ష్మి అతిధులుగా పాల్గొన్నారు. కాంతారావు పద్మనాభం త్యాగరాజు బాలకృష్ణ రావి కొండలరావు, జి. వి. రామచంద్రరావు డా. శివరామకృష్ణయ్య శేషయ్య శెట్టి ఎన్. వి. రాజ్‌కుమార్ గణేశ్ సిహెచ్. కృష్ణమూర్తి మాస్టర్ మురళి గీతాంజలి రమాప్రభ ప్రమీలారాణి ఛాయాదేవి సురభి బాలసరస్వతి లక్ష్మీకాంతమ్మ శాయికుమారి బేబి రాణి మున్నగు నటీనటులంతా నటిస్తున్న ఈ చిత్రాన్ని 1971 మార్చి మాసంలో అశేష ఆంధ్ర ప్రజలకు అందజేయాలనే నిర్మాత బి. పురుషోత్తంగారి సంకల్పం. చిత్రానికి రచన అప్పలాచార్య. సంగీతం కోదండపాణి. ఛాయ జె. సత్యనారాయణ.

అయ్యో! ఆదుర్తిగారూ! ఒక మాట!

దూరపుకొండలు ఎంత నునుపు?

శ్రీ ఆదుర్తి సుబ్బారావు అంటే తోడి కోడళ్ళు వెలుగునీడలు మూగమనసులు తేనె మనసులు సుడిగుండాలు లాటి అత్యుత్తమ చిత్రాలు వొక్కసారిగా తలపుకు వస్తాయి. తెలుగు చలనచిత్ర చరిత్రలో శ్రీ సుబ్బారావుకు ఒక ప్రత్యేక స్థానం వుంది. నిజానికి తెరముందు హీరోలపైనే ప్రజానీకం అమితంగా గ్లామర్ పెంచుకుంటున్న యీ రోజుల్లో తెరవెనుక దర్శకుడి స్థానమేమిటో విలువ ఏమిటో నిరూపించి దర్శకులకు కూడా అపూర్వమైన గ్లామర్ పెంచిన ప్రతిభాసమన్వితుడైన దర్శక వరేణ్యుడు శ్రీ సుబ్బారావు అంటే అతిశయోక్తి కాదు. ఆయన ఆ తన స్థానాన్ని ఈరోజు వరకూ కాపాడుకొనివుంటే అభి

ఎన్. వి. చలపతి

మాన సంఘాలు హీరోలకే కాదు—ఆయనకీ ఏర్పడివుండేవి నిస్సందేహంగా!

చిత్రం నిర్మించడానికి ఒక మంచికథను ఎన్నుకోవడం వొక యెత్తు. ఎన్నుకున్న కథావస్తువును వెండి తెర వెలుగునీడల్లో అపూర్వంగా తీర్చిదిద్దడం ఒక్కటీ వొక ఎత్తు. కథకన్న కూడా కధనమే కథలో కూడా లోపించిన ఉదాత్తతను వుద్వేగాన్ని పూరించ గలదు—అని ఎంతో గొప్పగా రుజువుచేసి యీనాటి యువ దర్శకులకు మార్గదర్శిగా 'గురువు' అని ప్రేమాస్పదంగా పరిశ్రమచేత పిలిపించుకున్న అఖండ మేధావి మన సుబ్బారావు.

తెలుగు ప్రేక్షక లోకంలో యింత కీర్తిని సంపాదించుకున్న శ్రీ ఆదుర్తి దురదృష్ట వశాత్తూ (అనే నా వుద్దేశ్యం!) హిందీ చిత్ర రంగంలో మొదటిసారిగా ఎల్వీ ప్రసాద్ ప్రసాద్ ప్రొడక్షన్స్ బ్యానర్ క్రింద నిర్మించిన "మిలన్" (మూగ మనసులు) తో ప్రవేశించారు. సరిగ్గా అక్కడ్నించే ఆదుర్తికి చెడ్డరోజులు ప్రారంభం అయాయేమో అనిపిస్తుంది.

తెలుగు చలనచిత్ర రంగంలో మరపురాని మహత్తర కళాఖండంగా "మూగ మనసులు" సృష్టించిన చరిత్ర అద్వితీయం అపూర్వం. మరో దర్శకుడు అణుమాత్రం కూడా స్పృశించలేదేమో అనిపించేటంత గొప్ప సాహసం చేశారాయన. ఆంధ్రదేశాన అంతటి ప్రేక్షకాభిమానాన్ని దోచుకున్న ఆదుర్తికి హిందీ చిత్రం "మిలన్" ఆ మాత్రము పేరుకూడా తీసుకురాలేకపోయింది. విమర్శకుల దృష్టిని ఏమాత్రం అందుకోలేకపోయారు. సంగీతం, పాత్ర



ఇంటి కొచ్చినా సెట్ కు వచ్చినా వచ్చినవాడు దొంగైనా దొరైనా గౌరవించి ఆదరించడం కనీస నారీ ధర్మం. అది లేని ఆడది ఆడదే కాదనిపిస్తుంది. ప్రాణభయంతో యింట చేరిన వాణ్ణి పోలీసు బలగం తోడ్పాటుతో కాల్చి చంపుతుంది "ద్రోహి"లో వాణిశ్రీ. ఆ దెబ్బకు పువ్వులా రాలిపోయినవాడు నిజానికి తన కన్న తండ్రే అని అని తెలుసుకుంటే మాత్రం ప్రయోజనం! కథ అంతటితో ముగుస్తుంది. నలుగురూ "ఛీ..." అని బాధపడుతూ బయటకు పోతారు. దెబ్బ తిన్న వాడే సాధించుకుంటాడు సానుభూతి! కావాలంటే ప్రేక్షకులు ఒకటికి రెండు సార్లైనా వాణిశ్రీ గురించే "ద్రోహి" చూడవచ్చు!

పోషణ, టేకింగ్ ఏ కోణంలో చూసినా కూడా తెలుగు చిత్రంతో సరితూగలేకపోయింది. అయితే గుడ్డిలో మెల్లగా విజయాన్నే సాధించింది. తదుపరి మిలన్ చిత్రంలో ముఖ్య పాత్ర ధరించిన సునీల్ దత్ నిర్మించిన మన్ కా మీత్ (కన్నెపిల్ల) చిత్రానికి దర్శకుడుగా పనిచేశారు. చిత్రం ఘోర పరాజయం పొందింది. అంతకు ముందు అద్భుతమైన చిత్రాలను నిర్మించిన సునీల్‌దత్ బ్యానర్‌కు కూడా చెడ్డపేరొచ్చింది. 'పైటింగ్స్ తియ్యడంలో మొనగాడు'అని ఆదుర్తిని వ్యంగ్యంగా ప్రశంసించాయి పత్రికలు! తొలిచిత్రం మిలన్ ద్వారా సంక్రమించిన కొద్దో గొప్పో పేరుకూడా తుడుచుకుపోయింది! ఒక్క మాటలో చెప్పాలంటే మన్ కా మీత్ తో "హిందీ విఠలాచార్య" గా బ్రేడ్ మార్కు పడిపోయింది! పై చిత్ర నిర్మాణానికి అటూ ఇటూగా కొద్ది ఏడాలో తెలుగులో పూలరంగడు విడుదలైంది. ఆ చిత్రంలో తిరిగి ఆదుర్తికి ఎంత పేరొచ్చిందీ అందరికీ తెలిసిన విషయమే!

"మన్ కా మీత్" తర్వాత ఆదుర్తి దర్శకత్వం వహించిన చిత్రం—హరగోవింద్ బహార్ ఫిలింస్ పేరిట నిర్మించిన దోలీ. తెలుగులో ఎంతో సంచలనాన్ని తీసుకువచ్చిన తేనెమనసులు యీ చిత్రానికి ఆధారం. ఈ చిత్రం కూడా బాక్సాఫీసు దగ్గర అడ్డం తిరిగింది. చిత్రంలో ఈనాటి బాక్సాఫీస్ స్టార్ రాజేష్ ఖన్నా హీరోగా నటించాడు. ఆదుర్తిని పత్రికలు, క్రిటిక్స్ అపరిమితంగా విమర్శించడం సాగించారు. బాగా చెప్పాలంటే తెలుగు ఫీల్డులో వుజ్వలంగా వెలిగిపోతున్న రోజుల్లో "హిందీ చిత్రసీమకు శ్రీ ఆదుర్తికి స్వాగతం" అంటూ ఆయన పై అభినందన పూర్వకవ్యాసాల్ని ప్రచురించిన ఆంగ్ల పత్రిక "బ్లిట్జ్" కూడా ఆయన్ను యిప్పుడు ఉల్టాసీదా దర్శకుడి క్రింద జమ కట్టింది! కాగా ఆదుర్తికి కంగారుపట్టుకుంది.

చెడి పుట్టింటికి (తెలుగు పరిశ్రమకు) చేరడం యిష్టంలేక పోయినట్లుంది! యిక లాభం లేదనుకుని బాబూమూవీస్ కంబైన్ బ్యానర్‌కు బూజు దులపడం ప్రారంభించారు. మళయాళంలో విశేషంగా ప్రస్తుతించబడ్డ "అగ్ని పుత్రి" హక్కులు కొన్నారు. సునీల్ దత్ వహీదాలతో "దర్పన్" గా పునర్నిర్మించడం ప్రారంభమైంది. తెలుగులో కూడా తీయాలనుకున్నారు అప్పట్లో. ఆయనే దర్శకత్వం వహించిన, శివాజీ నటించిన తమిళ ప్రతి విడుదలైంది. సోదిలోకి లేకుండాపోయింది. అయినా హిందీ నిర్మాణాన్ని కొనసాగించి పూర్తిచేశారు. యిక చిత్రం విడుదలకు ముందు పెద్ద ఎత్తున పబ్లిసిటీ పర్సనల్ యింటర్‌వ్యూస్, బ్రహ్మాండమైన స్టేట్‌మెంట్స్ దంచి పారేసి పెద్ద ఎక్స్‌పెక్టేషన్స్ పెంచారు ప్రేక్షకుల్లో. అంతేకాదు. చిత్రంలోని ముఖ్య నటీనటులచేత ప్రముఖ పత్రికల్లో వ్యాసా లిప్పించారు. విడుదలకు ముందు "ప్రివ్యూ" కూడా పెద్ద ఎత్తున ఏర్పాటుచేశారు. నానా తంటాలూపడి జమ్మూకాశ్మీర్‌లలో నాలుగు వారాలపాటు వినోదపు పన్ను మినహాయింపు సాధించారు. అఫ్‌కోర్స్! అడ్డమైన బొంబాయి చిత్రానికి ఏదో ఒక ప్రాంతంలో వినోదపుపన్ను మినహాయింపు పరిపాటయిపోయిందనుకోండి!! చిత్రం విడుదలయింది. దాదాపు అరకోటి రూపాయల వ్యయంతో నిర్మించిన చిత్రం నామరూపాలు లేకుండా మెయిన్ సర్క్యూట్స్‌లోనే యెదురు దెబ్బతింది.

యిక కీర్తి విషయానికొస్తే వున్నదానికి పెరిగిందీ లేదు, తరిగిందీ లేదు. దీనితో ఆదుర్తి పథకాలన్నీ తారుమారయ్యాయి. భవిష్యత్ ప్రణాళికలన్నీ ఒక్కసారిగా కూలిపోయాయి. ఇది ఇలా వుండగా 'సత్తెకాలపు సత్తెయ్య' ఆధారంగా ప్రేమ్‌జీ అనే నిర్మాత సుచిత్రా ఫిలింస్ బ్యానర్ క్రింద "మస్తానా" పేర చిత్ర నిర్మాణం ప్రారంభించి ఆదుర్తిని దర్శకుడిగా నియమించారు. ఈ మధ్యనే ఆ చిత్రం విడుదలయింది. చిత్రం ఒక మోస్తరుగా నడుస్తున్నదట. పత్రికలన్నీ

"ఆనాడు హిందీ చిత్రసీమకు సుస్వాగతం" అన్న పత్రికలే నేడు 'ఉల్టాసీదా దర్శకుడు' అంటున్నాయ్

ఆ చిత్రం క్రెడిట్ అంతా కూడా మహ మూద్ కే యిచ్చేశాయి! ఏది ఏమైనా వుర కలు పరుగులతో బొంబాయి పరుగెత్తిన ఆదుర్తికి హిందీ పరిశ్రమలో పెద్దగా గుర్తింపు రాలేదన్నది దృఢపడిపోయింది. ప్రస్తుతం "పూలరంగడు" ఆధారంగా బాబా మూవీస్ కంబైన్ బ్యానర్ క్రింద "మత్వాలా" అన్న పేరుతో రాజ్‌కపూర్ కొడుకు రణధీర్ కపూర్, బబితాల జోడీతో పునర్నిర్మిస్తున్నారు. యిదిగాక వీనస్‌వారు ధర్మేంద్ర హీరోగా తెలుగు డబ్బింగు "డ్రైవర్ మోహన్" ఆధారంగా "రాఖ్ వాలా" చిత్రానికి ఆజం ఆర్ట్స్‌వారు శారద అజయ్ సహానీలతో పునర్నిర్మిస్తున్న (మళయాళ చిత్రం 'స్త్రీ') చిత్రానికి, సునీల్‌దత్ నటించబోయే మరో రెండు కాపీ చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్నారు. పోతే మరో ముఖ్య విషయమేమంటే ఆదుర్తి హిందీలో యింతవరకూ ఒరిజనల్‌గా నిర్మించిన చిత్రం వొక్కటీ లేదు! ప్రస్తుత పరిస్థితులనుబట్టి చూస్తే ఆ అవకాశమూ కనుచూపు మేరలో కన్పించడం లేదు.

ముగింపులో మూడు ముక్కలు. "దూరపు కొండలు నునుపు" అన్న చపలత్వానికి పరిగెత్తిపాలుతాగడంకన్నా నిలబడి నీళ్ళు త్రాగడం మేలు అన్న లోకోక్తికి పాలుతాగి రొమ్ము గ్రుద్దడం అన్న కృతఘ్నతకు సృజనాత్మక శక్తి చచ్చిపోయి అర్ధంకాని పట్టుదలతో యాంత్రికంగా బ్రతుకు వెళ్ళమార్చుతున్న మట్టిబొమ్మ స్వరూపానికి శ్రీ ఆదుర్తి యీనాడు ప్రతిబింబంగా రూపొందడం ఎంతయినా

(మిగతా 12 వ పేజీలో)



కోడలు దిద్దిన కాపురం యోగానంద్‌కు అప్రతిష్ట తెచ్చిందనుకుందాం.

మరి జై జవాన్ మాటేమిటి?

కాగడాలో శ్రీ చక్రవర్తిగారు "కోడలు దిద్దిన కాపురం" చిత్రం గురించి సమీక్ష వ్రాస్తూ శ్రీ యోగానంద్ ఇంత చెత్త దర్శకత్వం ఏ చిత్రలోనూ చూపించలేదని వ్రాశారు. శ్రీ చక్రవర్తిగారు బహుశా యోగానంద్ దర్శకత్వంలో తయారైన "జై జవాన్" లాంటి చిత్రాన్ని చూసి ఉండరు! చైనా అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో "తోడు దొంగలు" చిత్రానికి బహుధా ప్రశంస లందుకొన్న యోగానంద్ జై జవాన్ లాంటి చిత్రానికి దర్శకత్వం వహించడం నిజంగా ఆయన దురదృష్టం! జై జవాన్‌కు దర్శకత్వం వహించింది కూడా యోగానందే అని చక్రవర్తిగారు గుర్తించాలి.

యోగానంద్ దర్శకత్వం వహించిన చెత్త చిత్రాలలో జై జవాన్ ఒకటి! దానికి కారణా లివి.

జవాన్లను గురించి "అ" "ఆ" లు తెలియకుండా జై జవాన్ చిత్రానికి దర్శకత్వం వహించారు.

ఈ చిత్రంలో జవాను పాత్రను ధరించిన శ్రీ నాగేశ్వరరావుగారు సరిహద్దులలో (యుద్ధం జరిగే సమయంలో) ఒకే ఒక గుడారము వేసుకుని పెట్రోలింగ్ చేస్తుం

సజ్జా బోస్ బాబు బి.ఎస్.సి.

టారు. (ఒక నర్సుతో సహా). ఆ సమయంలో శత్రువులు దాడి చేస్తారు. కాని అలా ఎన్నడూ జరుగదు. War front కు ఫిమేల్ నర్సులను రానీయటం జరుగదు. గాయపడిన వారికోసం Red cross వారుంటారు. ముఖ్యంగా ఆఫీసరు ఒక్కడుగా పెట్రోలింగు చేయడం ఎన్నడూ జరుగదు. శతృవులు అడ్వాన్సు అవుతున్న సమయంలో కేమాఫ్లేజి, కన్‌సేల్‌మెంటు ద్వారా ఆత్మరక్షణ చేసుకుంటూ వెనక్కు మళ్ళుతారు. అంతేకాని "సిస్టర్! నా దేశం కోసం నేనేమైనా ఫరవాలేదు. నువ్వు వెనక్కి వెళ్ళిపో" అని మంటలలో నిలబడి ఏ జవానూ అరవటం జరగదు! కేవలం ఆ పాత్రమీద ప్రేక్షకుల సానుభూతి పెంచటం కోసం Create చేసిన సంఘటన తప్ప మరొకటి కాదు. జై జవాన్ నాగేశ్వరరావు యోగానంద్ దర్శకత్వంలో నటించినట్లు కాదు యుద్ధంలో జరిగేది!

జవాన్లను నర్సులను కలిపి Army Centres లో తైతక్కలాడ నివ్వరు. ఒకే స్టేజిమీద జవాన్, కిసాన్ రూపాలలో ఒకే నాగేశ్వరరావు కనిపించడం హైలైటా? అదీ యోగానంద్ తప్పేనా! చిత్ర ప్రారంభంలో హీరోది లెఫ్టినెంటు రాంకు. టూరిస్టు సెంటర్‌లో కెప్టెన్! చివరికి మేజరు రాంకులో కనిపిస్తాడు!

Indian Army లో లెఫ్టినెంటు రాంకునుండి మేజరు రాంకుకు ప్రమోట్ కావడానికి కనీసం పది లేక పన్నెండు సంవత్సరాలు పడుతుంది. కాని ఈ చిత్రంలో హీరోగారి సర్వీసు 1962 చైనా దురాక్రమణనుండి పాకిస్థాన్ దండయాత్రవరకూ. అంటే నాలుగైదు సంవత్సరాలన్న మాట. ఈ మధ్యకాలంలో ఆయన మేజరు కావడం జరగని పని. ఎందువల్లనంటే చైనా దురాక్రమణ తరువాత పాకిస్తాన్ దండయాత్ర వరకూ యీ హీరో మరదలుతో డ్యూయెట్లు పాడుకుంటూ సెలవులోనే ఉంటాడు! సాధారణంగా సైన్యంలో జవాన్లకు సంవత్సరానికి 2 నెలలు సెలవు మంజూరు చేస్తారు. కాని ఈ చిత్రంలో అలా కాకుండా సంవత్సరాల తరబడి సెలవులో హీరోగారు ఉండటం గమనించ దగిన విషయం. ఇదీ యోగానంద్‌గారి దర్శకత్వ ప్రతిభకే చిహ్నమా? పాకిస్తాన్ దురాక్రమణ చేసింది కాశ్మీరు సరిహద్దులలో. అంతేగాని హీరోగారి ఊరిమీద కాదు. కాశ్మీరు సరిహద్దుల్లో యుద్ధానికి బయలుదేరిన జవానుగారు తన వెంట మరికొందరు సైనికులను వెంటబెట్టుకొని తన ఊళ్ళో ఉన్న బ్రిడ్జిలను కాపాడటం యోగానంద్ దర్శకత్వానికి మచ్చుతునకా?


ఏది సమంజసం? ఏది అసమంజసం? అసలు యోగానంద్ ఎన్ని చిత్రాలకు దర్శకత్వం వహించారో చక్రవర్తిగారిని చెప్పమనండి! రామారావుగారికి సాధ్యమైనా కాకపోయినా ప్రజలను ఉద్ధరించాలని ప్రబలంగా కోర్కె ఉందని వ్రాశారు చక్రవర్తిగారు. ఆయన ఉద్ధరించారో లేదో మన కనవసరం. యీయనేమి ఉద్ధరించారో మరి!

"ప్రేమించి పెళ్ళి చేసుకుంటారా", "పెళ్ళాడి ప్రేమించుకుంటారా" అనే సమస్యను గురించి Inter college debate (ఆత్మగౌరవం సినిమాలో) చూపించారు. "అమ్మ బాబో నమ్మరాదు ఆడపిల్లల్ని" అని విద్యార్థులు; అమ్మ బాబో నమ్మరాదు మగవాళ్ళను" అని విద్యార్థినులు (ఆత్మీయులు చిత్రంలో) గంతులు వేసిననాడు చక్రవర్తిగారేం ఉద్ధరించారు? ఆంధ్రదేశంలోని విద్యా కేంద్రాలను అంతన్యూనత పరచిననాడు ఎవరేమి ఉద్ధరించారు? ఆ చిత్రాలను గురించిగుండెలు బాదుకుంటూ సమీక్షలు వ్రాశారు జర్నలిస్టులు. ఆ సీక్వెన్సులను ఎందుకు విమర్శించలేదు? అంత చెడిపోయిన కాలేజి వాతావరణాన్ని బహుశా మీరూ విద్యార్థులే అయివుంటారు. మీరు ఎప్పుడైనా చూశారా ఎడిటర్‌జీ!

కోడలు దిద్దిన కాపురం స్క్రీన్ ప్లే గురించి వ్రాశారు చక్రవర్తిగారు. యోగానంద్ దర్శకత్వం కన్న రామారావుగారి ప్రభావం ఎక్కువ కనుపించిందన్నారు. మరి జై జవాన్ మాట ఏమని సెలవిస్తారు? అది స్క్రీన్‌ప్లేఅంటే ఎవరైనా నవ్వుతారు. పేరుకు దర్శకత్వం యోగానంద్. మరి ఆ చిత్రంలో ఆయన దర్శకత్వం అంత దరిద్రంగా లేదా?

కోడలు దిద్దిన కాపురం, శాంతి నివాసం చిత్రాలను పోలుస్తూ చక్రవర్తిగారు రెండు చిత్రాలూ ఒకటే కథ అని నిరూపించటానికి ప్రయత్నించారు. మరి గండికోట రహస్యం, సిపాయి చిన్నయ్య చిత్రాల మాటేమేటి? రెండూ అగ్రనటులు ద్విపాత్రాభినయం చేసిన చిత్రాలే. మొదటిది జానపదం రెండవది సాంఘికం. ఈ రెండు చిత్రాలలో కూడా కథలోనూ చిత్రీకరణలోనూ దగ్గర పోలికలున్నాయి. మొదటి చిత్రంలో ఒకరు రాజు. మరొకరు రైతు. రెండవ చిత్రంలో ఒకరు జమీందారు. మరొకరు సిపాయి. మొదటి చిత్రంలో

(తరువాయి 12 వ పేజీలో)



ఆ ఒళ్ళు అందరికీ వుంటుంది. ఆ కళ్ళే అపురూపం. కొంపలు కూలిపోయినా సామ్రాజ్యాలే కరిగిపోయినా అంతా ఆ కళ్ళ చలవే. శ్రీ మల్లిఖార్జునరావు దర్శకత్వంలో విజయరాణి కంబైన్స్‌వారు నిర్మిస్తున్న "మాష్టర్ కిలాడీ"లో విజయనిర్మల దృష్టి ఎవరిమీద పడిందో ఆ చిత్రం చూచి తెలుసుకుందాం!

విజయలలిత "హీరో" యజానికి విజ



ఇందులో ఒకామె నమ్మినవాడు దగాకోరు. యింకొకామె నమ్మినవాడు పిరికివాడు! ఏం చేస్తారు మరి యింతకంటె ప్రస్తుతానికి! సంజీవినీవారి "ప్రేమ జీవులు" లో రాజశ్రీ-సంధ్యారాణి!




రాజశ్రీని చూడగానే ఎవరికైనా ముందుగా పుట్టేబుద్ధి వాంఛ. ఆ వాంఛను పేర్మిగా ఆవిడ జమ కట్టుకున్నప్పుడే వస్తాయి చిక్కులన్నీ, "ప్రేమ జీవులు"లో రాజశ్రీకి తగిన పాత్ర లభించింది.

డిశంబరు 11 న రౌడీ రాణి చిత్రం అర్ధ శతదినోత్సవానికి విచ్చేసిన నటి విజయ లలిత. నటులు రాజుబాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, విజయచందర్, నిర్మాత ఏ. శేషగిరిరావు, నిర్మాణ నిర్వాహకుడు ఏ. పూర్ణచంద్రరావు, దర్శకుడు K. S. R. దాస్, ఛాయాగ్రాహకుడు కన్నప్ప, రచయిత విశ్వప్రసాద్, సంగీత దర్శకుడు సత్యం, ఆర్టు డైరెక్టర్ చలం, మొదలగువారితోపాటు నెల్లూరునుండి కలిసిన 'నెఫ్కా' నిర్వాహకులు, ఫిల్మ్ పత్రికా రచయితలు శ్రీ డేగా రాధాక్రిష్ణ, శ్రీ ఎం. సలీమ్‌బేగ్, శ్రీ యం. మారుతీరావుగార్లకు విజయవాడలో లక్ష్మి ఫిలిం డిస్ట్రిబ్యూటర్ల ప్రతినిధులు స్వాగతం చెప్పి, మనోరమ హోటల్‌లో బస ఏర్పాటు చేశారు. సాయంత్రం 5-30 గంటలకు ఫిలిం ఛేంబర్ భవనంలో సభ, తేనీటి విందు జరిగింది. సభా ప్రారంభంలో కీర్తిశేషులైన నెల్లూరు కాంతారావు పహిల్వాన్ మృతికి సంతాపసూచకంగా అందరూ రెండు నిముషాలపాటు లేచి మౌనంగా నిల్చున్నారు. సభకు ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. కళాకారులందరినీ లక్ష్మి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ మేనేజరు శ్రీ సీతారామయ్యగారు స్వాగతం చెప్పి వేదికపైకి ఆహ్వానించగా, మేనేజింగ్ పార్టనర్ శ్రీ చిట్టబ్బాయిగారు పుష్పమాలలు వేశారు. నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడమీ పక్షాన కార్యదర్శి శ్రీ ఎం. సలీమ్‌బేగ్‌గారు శ్రీ పూర్ణచంద్రరావును, ఆర్గనైజరు శ్రీ డేగా రాధాకృష్ణ చిట్టబ్బాయిగారిని, సహాయకార్యదర్శి శ్రీ ఎం. మారుతీరావుదర్శకుడు శ్రీ కె. ఎస్. ఆర్. దాస్‌ను పుష్పమాలాలంకృతులను చేసారు. ఉపన్యాసకులు శ్రీ తుర్లపాటి కుటుంబరావు శ్రీ గొల్లపూడి మారుతీరావుగార్లు 'రౌడీ రాణి' చిత్రంలోని విశిష్టతను నటీనటుల నటనా కౌశలాన్ని ప్రస్తుతిస్తూ ఉపన్యసించారు. కళాకారులందరూ ప్రసంగించారు. శ్రీ సీతారామయ్యగారి వందనసమర్పణతో సభ ఆనందంగా ముగిసింది. విజయా టాకీసులో 3 ఆటలకు కళాకారులు ప్రేక్షకులకు కనుపించారు.

★

విశాఖపట్నం పూర్ణా థియేటరులో డిశంబరు 11 సాయంత్రం విశాఖ నాటక కళా పరిషత్ నాటక పోటీలకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజుగారు అధ్యక్షత వహించారు. వారితో బాటు సన్మానితురాలు ప్రఖ్యాత సినీనటి శ్రీమతి అంజలీదేవిగారు, ఆ సన్మాన సంరంభానికి కర్తకురాలిగా శ్రీమతి లీలావతి సాంబమూర్తిగారు, విశాఖనాటక కళా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. అచ్యుత రామరాజుగారు, మంగరాజు





క్రింది పెదవి ఆ విగ్రహానికి తగినట్టు వుంది. ప్రేమించిన వాడికి ఛాలంజీ అనవచ్చు.
దౌనో కాదో మనం చెప్పలేం. పెదవులూ ముక్కూ కొంచెం మరచిపోగలిగితే వయస్సులో వుండద
లంగా వున్నాయనక తప్పదు. పాత్రనుబట్టి యీమెను ఎన్నుకొని వుండొచ్చు పద్మనాభం తన "మి
ఏది ఏమైనా పద్మనాభం చిత్రాల్లో తరచు కనుపించి యిటీవలే అడ్రస్ మార్చుకున్న గీతాంజలిలోకం పె
లున్నాయన్నది నిర్వివాదాంశం. పేరు లత.

జానికి విజయవాడలో నీరాజనం!





గారి పుత్రులూ స్థానిక పూర్ణా థియేటరు అధిపతి శ్రీ గ్రంధి బ్రహ్మాజీగారు కూడా వేదిక నలంకరించారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ అచ్యుత రామ రాజుగారి స్వాగతోపన్యాసం సభికుల రుచు లెరిగి రమ్యంగా సాగింది. మంగరాజుగారి కళాసేవనూ కళాభిమానాన్ని కళా హృద యాన్నీ ఒక్కసారి సభికులకు పరిచయం చేశారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మొట్టమొదటి నిర్మాతగా, పంపిణీదారుగా, ప్రదర్శకునిగా మంగరాజుగారి కృషిని పేర్కొన్నారు. అంతేగాక నాటక రంగా నికి ఆయన చేసిన సేవనూ అందించిన సహాయ సహకారాలనూ గుర్తుకు తెచ్చారు

ప్రసిద్ధ నటి శ్రీమతి అంజలీదేవిగార్ని సన్మానించగలగడం నిజంగా విశాఖ పౌరుల అదృష్టమేనంటూ ఆమె నటనా చాతుర్యాన్నీ ఉత్తమ నిర్మాతగా వ్యవహరించి కీర్తి ప్రతి ష్టలు గడించిన ఆమె సంస్కార హృద యాన్నీ సభికుల కరతాళ ధ్వనుల మధ్య శ్లాఘించారు.

రవీంద్ర భారతిలాంటి రంగస్థలం విశా ఖలో గూడా త్వరలో (1, 2 సం॥లలో) వెలుస్తుందనీ నాటక సంస్థలకు యిది చక్కని సహాయం కాగలదని. ఆయన అన్నారు.


ముఖ్య అతిథి శ్రీ హెచ్. సాంబ మూర్తిగారు మాట్లాడుతూ నాటక ప్రదర్శ నలు ప్రజలలో ఎలాంటి చైతన్యం తీసుకు రాగలవో విశదీకరించారు. కాళిదాసు "అభి జ్ఞాన శకుంతలం" లాంటి నాటకాలను వుదహరించి ప్రదర్శనలలో అవి సాధిం చిన ప్రయోజనాల్ని పేర్కొన్నారు. ఆ విధంగానే 'పాండవోద్యోగ విజయాలు' లాంటి పౌరాణిక నాటకాలు యీ నాటికీ ప్రేక్షకుల నాకట్టుకుంటున్నాయనీ, చదువు రాని వారిలో కూడా చక్కని చైతన్యం కలగడానికి యీ నాటక ప్రదర్శనలు ఎంత గానో వుపకరిస్తాయనీ ఆయన అన్నారు. మంగరాజు గొప్పతనాన్ని స్మరించి సభికు లచే మరొక్కసారి స్మరింపజేశారు. సన్మా నింపబడుతున్న అంజలి నటనా ప్రౌఢిని వర్ణించి ఆమె అతి చక్కగా రూపకల్పన చేసిన సినిమాలను పేర్కొని (ఇలవేల్పు, రంగులరాట్నం, లవకుశ మొ॥) ఆమెకి సన్మానం చేయడం సముచితం అది మన అదృష్టం కూడా అని ఆయన అన్నారు.

పిదప శాస్త్రోక్తంగా శ్రీమతి అంజలీ దేవిగారికి ఘనమయిన సన్మానం చేయ బడింది. సన్మానితురాలికి శాలువకప్పి, బొట్టు పెట్టి హారతిచ్చారు. సన్మానానికి సమాధానం చెబుతూ శ్రీమతి అంజలి మంగరాజుగారి గుణగణాల్ని వర్ణిస్తూ ఆయనను తను తండ్రిలా భావించాననీ తను యీనాడు నిర్మాతగా నటిగా ఈ స్థాయిలోవున్నా నంటే అందుకు వారిచ్చిన ప్రోత్సాహమే నని ఆమె పేర్కొన్నారు.

తగినట్టు వుంది. ప్రేమించిన వాడికి ఛాలంజీ అనవచ్చు. పై పెదవి మాత్రం ఆ పిల్ల
లూ ముక్కూ కొంచెం మరచిపోగలిగితే వయస్సులో వుండదగిన నిండుదనాలన్నీ పుష్క
నుబట్టి యీమెను ఎన్నుకొని వుండొచ్చు పద్మనాభం తన "మిడతంభొట్లు" కథానాయకిగా.
కనుపించి యిటీవలే అడ్రస్ మార్చుకున్న గీతాంజలిలోకంటె యీమెలో కొన్ని కొత్తదనా
త.



నిజానికి జమునకున్నంత పెర్సనాలిటీ గ్రేసూ పొంకాలూ మన తారలలో చాలా మందికి లేవు. కాని అవి వున్నాయని ప్రదర్శించడానికి ఆవిడ ఎప్పుడూ యిష్టపడలేదు. కాదంటే పేక్షకులు రానున్న "బంగారు తల్లి"లో మరోసారి తేల్చుకోవచ్చు!



ఫరవాలేదు! "అందరికీ మొనగాడు" ప్రారంభించాక భారతి బ్లాజు కూడా బరువు తూగుతోంది. ప్రేమించదగ్గ ముఖం ఒక్కటే కాదు ఆడపిల్లకు కావలసింది. మగవాడు వదులుకోలేని కండలు కూడా కాస్త అవసరం!

పరిశ్రమ మారాలంటే ముందు జర్నలిస్టులు మారాలి!



ప్రపంచం తెలియని సాధు సంసారికి డబ్బు కంటె తీపైనది ప్రపంచంలో మరేదీ వుండదు. అందునా అలాటి సంసారికి ఆ మాత్రం తెలివైన భార్య లభించడం మరింత అదృష్టం! శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్న "వింత సంసారం"లో (సంచలనం సృష్టించిన తమిళ చిత్రం వియత్నాం వీడు ఒక సాంసారిక శృంగార ఘట్టం-

రాజుగారికి విషప్రయోగం జరిగి ప్రమాద స్థితిలో ఉన్నప్పుడు, మంత్రి మాటను కాదనలేక ప్రజల క్షేమం కోరి రైతు రాజుగా నటించడానికి ఒప్పుకుంటాడు. రెండవ చిత్రంలో సముద్ర ప్రమాదంలో జమీందారు మరణిస్తే, జమీందారు తల్లి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా జమీందారు తమ్ముడి సలహా మేరకు సిపాయి జమీందారుగా నటిస్తాడు. మొదటి చిత్రంలో రాజు వేషంలో ఉన్న వాడిని భర్త అనుకొని రాజు భార్య భ్రమ పడి సమీపించబోతుంది. రెండవ చిత్రంలో సిపాయిని జమీందారను కొని జమీందారు మరదలు భ్రమపడుతుంది. మొదటి చిత్రంలో రాజు వేషంలో రైతు తన ప్రియురాలిని రహస్యంగా కలుసుకుంటే రాజు భార్య తల్లీ అతనిని అనుమానిస్తారు. రెండవ చిత్రంలో సిపాయి తన భార్యను రహస్యంగా కలుసుకుంటే గూడెమంతా అతనిని అనుమానిస్తారు. క్లైమాక్సు చిత్రీకరణలో కొద్ది తేడాలున్నా రెండు చిత్రాలూ ఒకే రీతిగా ఉన్నాయి.

చక్రవర్తిగారు ఆ రెండు చిత్రాలూ చూడ లేదా? చూస్తే ఏం చేశారు? గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నారా మన కెందుకని మౌనం వహించారా? విమర్శ అనేది ఎప్పుడూ వ్యక్తులనుబట్టీ సంస్థలనుబట్టీ ఉండకూడదు. ఎవరిని గురించి వ్రాసినా, ఏ సంస్థను గురించి వ్రాసినా నిష్పక్షపాతంగా ఉండాలి. అంతే కాని జర్నలిజం ప్రాణాన్ని దిగజార్చకూడదు. అర్థం ఉండాలి లేకపోతే అది విమర్శ అనిపించుకోదు. అతి తెలివి అవుతుంది.

"మరో ప్రపంచం" చిత్రం చూసి పత్రికలు గుండెలు బాదుకున్నాయి (కాగడా తప్ప). వాస్తవంగా అది మావో సిద్ధాంతానువర్తి వేసిన చిత్రం. నాయకులు కాగితపు పులులని, ప్రజాకోర్టుల ద్వారా సమస్యలు పరిష్కారం కావాలని, తల్లి తండ్రి అన్న చెల్లెలు అనే భావం లేకుండా ఉండాలని, ధనిక సమాజాన్ని నాశనం చేయాలనే వర్గ భేదాలతో నిండి ఉన్న చిత్రాన్ని చూసి ఇటువంటి చిత్రం రాలేదని కోసే వారు జర్నలిస్టులు! స్పెషలు ఆర్డినెన్సు కోర్టులో ఆడియన్సుని చూపించడం ఈ చిత్రంలో ఒక వింత. పిల్లల్ని ఎత్తుకుపోయి కళ్ళు పీకేసి ప్రయోజనం పొందే దొంగల ముఠా ఈ చిత్రానికి ఒక సైడ్ హైలైట్. ఈ చిత్రానికి పత్రికల వాళ్ళు నీరాజనా లర్పించి వేశారు. మన ఖర్మ! చిత్రంలో ఊహించినట్లు నిజంగా అటువంటి "మరో ప్రపంచం" ఉంటే ఎంత బాగుంటుందని ఒక విలేఖరి సమీక్షించారు! అటువంటి అభిప్రాయం గల వారంతా ఒకసారి చైనా వెళ్ళివస్తే బాగుంటుంది.

చిత్ర సమీక్షలు నిర్మొహమాటంగా వుండాలి. తగిన స్థాయిలో వ్రాయగల జర్నలిస్టు లెవరూ "అగ్గి వీరుడు", "విజయం మనదే", "లక్ష్మీకటాక్షం", "జై జవాన్", "మరో ప్రపంచం" "భలే రంగడు", చిత్రాలను గురించి ఘనంగా వ్రాయరు. నిజమైన విమర్శ వ్రాయగలిగి ఉంటే అటువంటి చిత్రాలు అనవసరం. దండగ. అటువంటి చిత్రాలు ప్రజలను పరిశ్రమను వక్రమార్గాలను పట్టిస్తున్నాయని ఘోష పెట్టి ఉండేవారు.

ఎడారిలో ఒయాసిస్సులాగ తెలుగు చిత్ర పరిశ్రమలో జై జవాన్ అలాంటిదని వర్ణించారు "జాగృతి" లక్ష్మీనారాయణగారు. ఎంతవరకు సమంజసం?


"అగ్గివీరుడు", "విజయం మనదే", "లక్ష్మీకటాక్షం" చిత్రాలు జర్నలిస్టుల దృష్టిలో విఠలాచార్య దర్శకత్వానికి "మచ్చుతునకలా?" Box office దగ్గర "క్లిక్ మన్న" చిత్రాలా? జర్నలిస్టులు కూడా ఎందుకిలా ఆత్మ వంచన చేసుకుంటారు? అగ్గి వీరుడు చిత్రం సమీక్షిస్తూ ఆంధ్రప్రభ ఈ విధంగా సమీక్షించింది. "ప్రేక్షకుల జేబులు ఎలా దోచుకోవాలో విఠలాచార్యకు బాగా తెలుసు. దానికినిదర్శనం అందరను ఆనందింపజేయగల ఈ చిత్రమే!!" విజయం మనదే, లక్ష్మీకటాక్షం చిత్రాలు నిర్మాతలకు లాభాలు తెస్తాయనీ ప్రజలు ఆదరిస్తారని కూడా వ్రాశారు! మొదటి చిత్రం 5 వారాలూ రెండవది సంయుక్త 9 వారాలూ ఆడింది!!:

జర్నలిస్టులు పరిశ్రమ పురోగమించే విధంగా సమీక్షలు వ్రాయలేనంతకాలం ఈ పరిశ్రమ గతి యింతే. ఎందువల్లనంటే నిర్మాతల దృష్టి మారదు. ప్రేక్షకుల టేస్ట్ ఇప్పుడే మారుతోంది. ఈ సమయంలోనే సరైన విమర్శలు రావాలి. నిర్మొహమాటమైన సమీక్షలు వ్రాయాలి. కాని ఈనాడు జరుగుతున్న దేమిటి? రామారావు పత్రికలు కొన్ని, నాగేశ్వరరావు పత్రికలు కొన్ని! మరి ప్రేక్షకులవో....ఏమో! ఏమో!!.... ఎవరికి తెలుసు?

(8-వ పేజీ తరువాయి)

దురదృష్టకరం!!! శ్రీ ఆదుర్తి మారాలి. ఇంత అభిమానముంచిన మన్ని మరువ కూడదు.

(విపరీతమైన ప్రేమ వున్నచోటే అంతటి ద్వేషానికి కూడా తావుంటుంది అంటూ ఉంటారు అప్పుడప్పుడు శ్రీ అక్కినేని. అది నూటికి నూరుపాళ్ళు నిజం అనడానికి శ్రీ ఆదుర్తిమీద శ్రీ చలపతివ్రాసిన యీ విమర్శే నిదర్శనం. యీ విమర్శకు శ్రీ ఆదుర్తి చిన్నబుచ్చుకో నక్కర్లేదు. గర్వించాలి. ఏమంటే తెలుగుదేశం తనను ఎంతగా అభిమానించిందో తన మీద ఎన్ని ఆశలు పెంచుకుందో తెలుసుకుందుకు ఆయనకు యీ విమర్శ సరిపోతుంది. అలాగే స్వభాషను వదలి స్వంతవాళ్ళు (తెలుగు ప్రజలు) యిచ్చిన అవకాశ బలం ఆలంబనగా ఆయన పరభాషలకు పోయి పూర్తిగా తెలుగు వాళ్ళని యిగ్నోర్‌చేసినందుకు చేస్తున్నందుకు ఎంతబాధ కలుగుతోందో కూడా గుర్తించాలి. శ్రీ చలపతి గారి ఒక్కరి విమర్శే కాదు యిది. ఆంధ్ర దేశంలో ఏ ప్రేక్షకుణ్ణి కదిలించినా నేడు యిదే విమర్శ (ఏ రూపంగా కావచ్చు) వినబడుతోంది. ఆంధ్ర ప్రేక్షకులు ఆయనపై వుంచిన అనన్యాభిమానం విచారంతో కూడిన ద్వేషంగా మారుతోంది. అనేకసార్లు కాగడా శర్మ కూడా సెటైరికల్‌గా యిదే ఫీలింగ్స్ వ్యక్తం చేశాడు. డబ్బొక్కటే మనిషికి పరమావధి కాదు— ఎడిటర్)



ఏ యిద్దరు మగవాళ్ళ మధ్య కలతకైనా సహజంగా ఆడది కారణమై వుంటుంది. కాంతారావు కోపం చూస్తే ఆయనకు కృష్ణ ఏదో యెసరు పెట్టినట్టే కనిపిస్తోంది. అయినా కాంతారావు కృష్ణను ఏం చెయ్యగలడో ఆ ఆడదాన్ని కృష్ణ ఎలాసాధించుకో గలడో సంజీవినీవారి "ప్రేమ జీవులు" చూస్తే తెలుస్తుంది!

"నా పాపకు సినిమాగాలి తగలడం నా కిష్టంలేదు" — కె. ఆర్. విజయ

"మీరు స్వంతంగా సినిమా తీస్తున్నారని విన్నాను?"- ఒక విలేఖరి నటి కె. ఆర్. విజయను వేసిన ప్రశ్న యిది.

"లేదు. నా కలాటి ఉద్దేశాలు ఏమీ లేవు—" విజయ జవాబు.

"మరి మీ ఆయన సినిమా తీస్తున్నట్టు విన్నాను?"— తిరిగి విలేఖరి అడిగాడు.

"అవును. ఆయన తీస్తున్నారు. ఫ్రెండ్స్‌తో కలిసి...."

"ఆయనకు సినిమా వ్యాపారంలో అనుభవం వుందా?"

"ఏదో కొంచెం వుంది. పరవాలేదు....."

"ఆయన తీస్తే ఒకటీ మీరు తీస్తే ఒకటీనా? ఆయన తీసినా మీరు తీస్తున్నట్టే కదా?"

"అవును. కాదని ఎలా అనగలను?" అందామె నవ్వుతూ.

"సరే! మీ ఆయన తీసే చిత్రం సక్సెస్‌మీద మీ అభిప్రాయం?"

"నే నెలా చెప్పగలను. తియ్యడంమీదా ప్రేక్షకుల అభిరుచిమీదా ఆదరణమీదా ఆధారపడే విషయం కదా అది?....!'

"మీరీ మధ్య నాలుగు రేసు గుర్రాలను కొన్నారట. అంత యింట్రస్టా మీకు?"

"నా కేమీ లేదు. మా ఆయనకూ ఆ యింట్రెస్టు లేదు. ఫ్రెండ్స్ అడిగితే కాదనలేక కొన్నారు...."

"మీరు రేసులకు వెళ్ళరా?...."

"ఆ అలవాటు లేదు. ఒక్కసారి వెళ్లాను. బోరు కొట్టింది. ఏమిటో ఆ పరుగులూ-ఆ భాషలూ-లెక్కలూ! గుఱ్ఱాల్లో నా పేరుగల గుఱ్ఱంకూడా ఒకటుంది. విజయ అని పేరు పెట్టారు మా ఆయన!"

"గుఱ్ఱాల సంగతి ఒదిలేద్దాం. స్వంత విమానం వుంది గదా? అస్తమానూ తిరుగుతూవుంటారా దానిలో.ఎక్కడెక్కడికి వెడుతూవుంటారు?"—

"నా మొహం. నా కెందు కది! ఎక్కడికెడతానని! మా ఆయన వ్యాపారంమీద పోతూవుంటారు గనుక కొనుక్కున్నారు, అది కూడా ఫోర్ సీటరే. సరదా పుడితే తప్ప దాంతో మనకి పన్లేదు...."


"ఇప్పుడు జరుగుతున్న బ్లాక్‌మనీ దాడులపై మీ అభిప్రాయం?"

"మనదాకా వస్తేకదా మన కదేమిటో తెలిసేది? మన దగ్గర అదేం లేదు. మన కాసంగతి తెలియనూ తెలియదు...." నిర్మలంగా చిరునవ్వు నవ్వింది. విలేఖరి అసలు ప్రశ్న అడిగాడు.

"సినిమాల్లో ముద్దులుమీద మీ అభిప్రాయం ఏమిటి?"

"నా కసహ్యం.సినిమాల్లో ముద్దులూ నగ్న ప్రదర్శనలూ కావాలంటే ఆ సినిమాల్లో యికముందు నేను నటించనే నటించను. ప్రేక్షకులు కూడా అవి కావాలంటున్నారని నే ననుకోను. క్రమంగా అలాటివి వస్తే-సినిమాలమీదా తారల మీదా ప్రజలకూడా అసహ్యం కలగవచ్చు, అసలు సినిమాలకే ముప్పు రావచ్చు. యిది నా భావం...."

"కొన్ని చిత్రాల్లో స్విమ్మింగ్ సీన్సులో మీరు నగ్నంగా ఎంతో అందంగా కనుపించారు. మరి అలాటి సీన్సు వచ్చినా నటించరా యికముందు?...."



జమున హరనాథ్‌ల కాంబినేషన్ పలు చిత్రాల్లో రాణించింది. "శ్రీదేవి"తో హరనాథ్‌కు మరో కాంబినేషన్ కూడా ఏర్పడింది. అది కె. ఆర్. విజయతో.

"ఓ! నటిస్తాను మీరు చూడగలిగితే యీ శరీరాన్ని...." అంటూ పకపకమని నవ్వుతూ ఒక్కసారి లేచి చీర అదుముకుని సరిచేసుకుని అద్దంలో తన్ను తాను చూసుకుంది. విలేఖరికీ నవ్వొచ్చింది.

"అయినా ఫరవాలేదు. మీరు లావెక్కినా కంద దుంపకు పిలకలొచ్చినట్టు కాకుండా ప్రపోర్షనేట్‌గా అందంగా సెక్సీగా లావెక్కారని అభినందించారు యీ మధ్య ఒక తెలుగు పత్రికలో (కాగడా). ఆ కామెంట్‌మీద మీ అభిప్రాయం?.." విలేఖరి.

"గర్వంగా వుందిప్పుడు నాకు. లావెక్కానంటే బాధ కలుగుతుంది గాని అందంగా లావెక్కానంటే బాధేమిటి? అభిమానులందరూ అలాగే అంటారు. ఆ విలేఖరి వర్ణన బాగుంది...." అందామె.

"నాజూగ్గా తయారవడానికి కొంచెం కృషికూడా అవసరం గదా? అలాటిదేమీ చెయ్యరా మీరు?...."

"ఎవరికుండదు చెయ్యాలని. ఎన్నో చేశాను. ఏం చెయ్యను. ఈ ఒళ్లు యింక మనం చెబితే వినడంలేదే?...."

టాపిక్ మారింది.

"ఒక్కమాట. కాలేజీగరల్స్ అనేకమంది సినిమాల్లో చేరాలని వువ్విళ్ళూరుతున్నారు. మీ సలహా?...."

"నా సలహా దేనికి! చేరమనండి. ఎవరైనా చేరవచ్చు యిందులో....కాని ఒక్క సలహా. స్వానుభవంతో చెబుతున్నాను. సినిమా జీవితం మామూలు జీవితంలాటిది కాదు. ఏ అనర్థాలకైనా అయిష్టాలకైనా తల ఒగ్గాలిందులో. ఎప్పుడేం వస్తుందో చెప్పలేం. తార కావడానికి ముందు చాలా వుంటుంది శ్రమా బాధా! చదువుకుని పెళ్ళిళ్ళు చేసుకుంటే జీవితం సాఫీగా వుంటుంది. పరువూ గౌరవం తన మీద తనకి సంతృప్తీ వుంటాయి....సినిమా జీవితం నిర్మలంగా సాగాలని కోరుకునే జీవితాలకి మంచిది కాదు...."

ప్రతిమాటా గుచ్చి గుచ్చి చెప్పింది. నిశితంగా వాడింది. విలేఖరి తృప్తిపడ్డాడు.

"మరి మీరు పెళ్ళిచేసుకుని సంసారిక జీవితం గడుపుతున్నారుగదా? సినిమా జీవితానికి ఆటంకంగా లేదూ?.... విలేఖరి అడిగేశాడు.

"అదేం లేదు. పెద్ద తారనైనాకనే పెళ్ళి చేసుకున్నాను. నన్నెవరూ యిప్పుడు ఏ యిబ్బందీ పెట్టలేరు. నా ఫేమ్ కావలసినవాళ్ళూ నాకేలంటూ కావలసిన వాళ్ళే నా దగ్గర కొస్తారు...." ఖచ్చితంగా చెప్పింది.

"ఒక్కమాట?"

"ఏమిటది?...." అడిగింది.

"మీకో పాప వుందిగదూ?"

"వుంది...."

"మరి సెట్స్‌కు ఎప్పుడు తీసుకురారేం?...."

"నేను నటిస్తాను గాని అదికాదుగా?"

"కాకపోయినా పగలల్లా ఒదిలివుండడం కష్టం కదా?..."

"కష్టమే. కాని పాపకి ఆ కెమెరాలూ సినిమాలూ అలవాటు చెయ్యడం నా కిష్టంలేదు. పాప నాలా సినిమా మనిషి కాకూడదు ఏనాటికీ. దాని జీవితం పవిత్రంగా నిర్మలంగా సాగాలి."

"అంతే...."

"అంతే...."

"ఈ మధ్య వచ్చిన చిత్రాల్లో మీరు నటించగా మీకు నచ్చిన చిత్రమేది?...."

"తెలుగులో శ్రీదేవి...."

—జితేంద్ర.



జాకెట్టు బుసలు కొడుతోంది. యౌవనం మిసమిసలాడుతోంది. ఆపైన మందు కొడుతోంది. యిక చెప్పాలా...! "కిలాడీ సింగన్న"లో సంధ్యారాణి.

ఎడిటర్స్ మెయిల్

కె. మల్లేశం—వరంగల్.

ప్ర: శ్రీదేవి" నిర్మాతలు పెద్దపల్లి వారై వుండి పెద్దపల్లివారు సమర్పించు అని వేసుకోక "బి. ఎస్. నారాయణ సమర్పించు—" అని తెరమీద వేసుకోవడానికి కారణం?

జః శ్రీ బి. ఎస్. నారాయణ ప్రతిభగల సౌజన్యనిధి. ఒక మంచి చిత్రం తయారుచేశారు. అందుకు గాను అభినందన పూర్వకంగా నిర్మాతలు అలా వేసివుంటారు. సంతోషించ దగ్గదేకదా ఆత్యాగం. మనకు "మంచి" నిర్మాతలు వస్తున్నారని గర్వంగావుంది నా కిప్పుడు మీ వార్త చదివాక!

సి. డి. రావు—తాటిపాక.

ప్ర: మీరూ అన్నపూర్ణా మధుసూదన రావుగారూ ఎన్నిసార్లు ఫోన్ చేసినా విజయ నిర్మల బాత్‌రూములోనే వున్నట్టు సమాధానం వస్తుంది అని జవాబిచ్చారు లోగడ సంచికలో. దాని తాత్పర్యం?

జః అది యిప్పటి సంగతికాదు. చాలాకాలం నాటి సంగతి. కేవలం జోక్‌గా వేశాను. అంతేగాని నాకున్నా ఆయన కంత అవసరం లేదెప్పుడూ ఆమెతో!

ప్ర: ఎ. ఎన్. ఆర్. తో మొదలుపెట్టిన ఖడ్గ తిక్కన ఏమైనట్టు?

జః కర్నూలు రోడ్‌లో హత్యచెయ్యబడ్డాడు.

సి. హెచ్. సీతారామరాజు-ద్వారపూడి.

ప్ర: హిందీనటి హేమమాలినిపై మీ అభిప్రాయం?

జః కాగితం (పబ్లిసిటీ) పులి!

ప్ర: తమిళ నటుడు యం. ఆర్. రాధా ఏమైనట్టు?

జః జైలునుంచి విడుదలైనట్టువార్తలు.

జి. ఆర్. ప్రసాద్-విజయవాడ.

ప్ర: తిరిగి దేవదాసు తీస్తారా? ఎ. ఎన్. ఆర్. మళ్ళీ అలా నటించగలడనేనా?

జః అసలు నటించగలడా అనుకున్నాను నేను ఆ దేవదాసుకు ముందు. రాశానుకూడా పత్రికలనిండా. చిత్తు చేశాడు నన్ను. ఏం చెప్పగలం!

ప్ర: యువ గాయకుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యంపై మీ అభిప్రాయం?

జః చాలా మంచివాడు.

ప్ర: ఎన్. టి. ఆర్. అడ్డమైన పిక్చర్లలో నటించడానికి డబ్బు ముఖ్యకారణం కాదు. మరి ఏమిటి కారణం?

జః ఎవరన్నారు?

వి. వి. రావు—గూడూరు.

ప్ర: దేవదాసుగా తిరిగి నాగేశ్వరరావు నటిస్తున్నాడంటే రామారావు కెలా వుంటుంది?

జః ఇంకో కోడలు దిద్దిన కాపురం వేసి గెలుస్తాడాయన. డబ్బు దాని కొస్తుంది - దీనికిరాదు అనేదేముంది గనుక!

లింగం పట్టాభిరామయ్య—విశాఖపట్నం.

ప్ర: "ధర్మదాతలో సంజీవి ఉత్తమ దర్శకుల జాబితాలో చేరాడంటాను. ఏమంటారు?

జః బాక్సాఫీసు దర్శకుల జాబితాలో చేరాడాయన.

ప్ర: కాగడా నడపడంలో మీ ఆశయం?

జః కనీసం కాఫీకి ఒక్క పైస!

ప్ర: ప్రపంచంలో డబ్బుకి విలువ ఎప్పుడు వస్తుంది?

జః కావలసింది ఫ్రీగా దొరకనప్పుడు!

ప్ర: ఎవరైనా ఎప్పుడైనా ముహూర్తం రోజున చిత్రానికి క్లాప్ కొట్టించారా మీ చేత?



"ఇంటర్వ్యూకి అసలు పనికొస్తారోలేదో ముందు నేనే తేల్చి మేనేజరుతో చెప్తాను. నువ్వు పనికొస్తావనుకున్నాను గనుకనే సెలక్ట్‌చేసి మేనేజరు దగ్గరకు పంపించాను. భేష్! అప్పుడే అనుకున్నాను ఉద్యోగం ఖాయం అని! కంగ్రాట్యులేషన్స్! మరి నా మామూలు?...."

జః లేదు. చాలామంది ఆ రాత్రి మరోటి కొట్టించారు!

ప్ర: అక్కినేని మీకు దగ్గర బంధువా ఎడిటర్‌జీ!

జః యీ జన్మలో కాదు.

ప్ర: అన్నపూర్ణా జగపతివంటి మహోన్నత సంస్థలు జానపదాలూ పురాణాలూ నిర్మించ రెందుచేత?

జః వాటిని జరాబుచేసి కత్తిరీ చెయ్యడం యిష్టంలేక. పురాణాలమీద గౌరవం వుండి!

కె. ఎస్. రావు—హైద్రాబాద్.

ప్ర: ఇక్కడ ఎన్. టి. ఆర్. థియేటర్లో అన్నీ హిందీ చిత్రాలే వేస్తున్నారు (ఒక్క పెళ్ళి కూతురు తప్ప). యిదేనా తెలుగుతనం?

జః మరి అక్కడ తెలుగు వాళ్ళే ఎక్కువగా హిందీ చిత్రాలే చూస్తారు గదా. ఆ తెలుగుదనానికి ఏం చెబుతారు మీరు? ఏవి బాగుంటాయో అవి చూస్తారు జనం. అందులో తెలుగుదనం ప్రసక్తి ఏముంటుంది!

పి. కె. పి. రావు—పెరంబూర్.


ప్ర: ఎ. ఎన్. ఆర్. తో శ్రీ శివ కుమారరెడ్డి తిరిగి దేవదాసు తీస్తున్నారన్న వార్త ఎంతో ఆసక్తిని కలిగించింది. తిరిగి దేవదాసులో నటించనున్న శ్రీ ఎ. ఎన్. ఆర్. ఏమంటున్నారో వినాలని వుంది?

జః కలుస్తాను. వచ్చేసంచిక చదవండి.

ఎమ్. కృష్ణారావు—ఏలూరు.

ప్ర: చైతన్య చిత్రా వారి "స్వర్గానికి నిచ్చెనలు" వల్ల ప్రజలకేమైనా ఉపయోగం వుంటుందా? ఎట్టిది?

జః ఆ చిత్రం రాగల ఎన్నికలకు ముందు విడుదల అయితే -తిరిగి ప్రజాస్వామ్యమే నిలబడ్డా - ఆంధ్రాలో కూడా బీహార్‌లోవలె పదిసార్లు ప్రభుత్వాలు పడి లేస్తూవుంటాయి. ప్రజల్లో



"ఆ ముసలమ్మని వెనకనుంచి చూశాడు. రంభ అనుకున్నాడు. ముందుకు గబగబా నడిచివచ్చి చూశాడు. అంతే. కుప్పలా కూలిపోయాడు ..."

అలాటి చైతన్యం పుడుతుంది. 5 రూపాయలకు ఓటు పద్ధతి నశిస్తుంది. సోకాల్డ్ రాజకీయ వాదులకూ పార్టీలకూ మంచి లెసన్ అవుతుంది!

వై. హరిప్రసాద్—నెల్లూరు.

ప్ర: మీతో వచ్చిన చిక్కే యిది! అస్పష్టత తప్ప స్పష్టత ఎరగము గదా జవాబుల్లో....?

జ: ఏదైనా అలా వున్నప్పుడే సాగను. అడగ్గానే దొరికిపోతే అయిదు నిమిషాల్లోనే తీరిపోతుంది ఆరాటం. కాదంటారా?

కె. సురేష్ కుమార్—తెనాలి.

ప్ర: మాజీ రాష్ట్రపతి శ్రీ ఎస్. రాధాకృష్ణన్‌గారి అడ్రస్?

జ: మద్రాసు 4, అని వ్రాయండి. చాలదా? ఆయన అడ్రస్ కూడా పూర్తిగా కావాలా!

డి. సత్యనారాయణ, రామచంద్రపురం.

ప్ర: మీరు సెన్సారుబోర్డు సభ్యులుగా వుంటే....?

నటించాడు. కృష్ణను అలాటి వీరగాధలలో వీరోచిత పాత్రలలో చెయ్యమని సలహా యివ్వకూడదూ?


జ: చిత్రంగా వుంటాయి మీ పాఠకుల లేఖలు చూస్తుంటే. కొంతమంది అతణ్ణి అసలు నటుడే కాడంటారు. కొంతమంది యింత చక్కగా వ్రాస్తూ వుంటారు. అతడి చిత్రాలకు ఓపెనింగ్స్ లక్ష దాటుతూ వుంటాయి. ఎక్కడుందో క్లిక్ అర్థం కాదు. కృష్ణ యిప్పుడు అలాటి వీరగాథే ఒకటి తీస్తున్నాడు. త్వరలోనే చూస్తారు!

కె. హుస్సేన్‌పీరా-కొత్రపాడు.

ప్ర: కాంగ్రెస్ మంత్రులందరూ ఖద్దరు టోపీలు వేసుకుంటారు. మరి ప్రధాన మంత్రి శ్రీమతి యిందిరాగాంధీ వేసుకోదు ఎందువల్ల?

జ: టోపీ వెయ్యడమే తప్ప వేసుకోవడం వేయించుకోవడం అలవాటు లేదావిడకు!

ప్ర: రాళ్ళూ రత్నాలూకూడా భూమిలోనే దొరుకుతాయి. కాని రత్నాలకిచ్చే



"బర్తు కంట్రోలు బర్తు కంట్రోలు అంటూ అదేదో తెచ్చి నా మొహాన పడేశావు రాసుకోమని! నెల్లాళ్ళయింది అసలు కోరికంటూ పుట్టి నీ మొహంమండా! పుట్టే పిల్లల్ని నువ్వు పోషించలేకపోతే పీడాపోయిరి నేను పోషిస్తాను గాని యింకెప్పుడూ యిలాటి పాడుపన్లు చెయ్యకు....! క్లబ్బు కెళ్ళడానికే సిగ్గుగా వుంది...."

జ: రెండు మంచి చీరలుకొని తెచ్చి జ్యోతిలక్ష్మికీ విజయలలితకూ యిచ్చి "చూడండమ్మా! ఎన్నిసార్లు చూపించినా మీ దగ్గరున్నది అంతే. ఇకనైనా దాని విలువ కాపాడుకోండి" అని తండ్రిలా మంచి చెడ్డలు చెప్పి పంపేవాణ్ణి! తప్పకుండా వినివుండే వాళ్ళు!

ప్ర: కోడలు దిద్దిన కాపురం అతుకుల బొంత. కోడలు మామగారితో పేకాడుతుంది. వదిన మరిదితో ట్విస్ట్‌డాన్స్ చేస్తుంది. అయినప్పటికీ చిత్రం విజయవంత మయింది. ఏమంటారు?

జ: ఏ పరిస్థితుల్లో ఎలా కథచెప్పడం కోసం అవన్నీ చూపించారో నేను చిత్రం చూస్తేగాని విమర్శించలేను. ఒక్కటి నిజం. విపరీతమైన విమర్శలు వచ్చినా ఆ చిత్రం విజయభేరి మ్రోగించింది. ఒద్దంటూనే కావాలనిపించే సరుకేదో వుందన్నమాట ఆ చిత్రంలో!

పి. రామరాజు-సత్యవేడు.

ప్ర: మొన్న "అసాధ్యుడు" సెకండ్ రైమ్ వచ్చినప్పుడు చూశాను. అందులో అల్లూరి సీతారామరాజుగా కృష్ణ చక్కగా

విలువ రాళ్ళకివ్వం. ఎందువల్ల?

జ: రాళ్ళెక్కువ-రత్నాలు తక్కువ. అంతే కారణం. దొరకని దానికోసమే మనిషి మొదట్నుంచీ కొట్టుకు చస్తున్నాడు. దొరికిన దానితో అయిదు నిమిషాల తర్వాత అవసరం వుండదు కదా!

ఎ. అయోధ్యారెడ్డి-మిట్టపల్లి.

ప్ర: శర్మగారూ! మీ వయస్సు ఏ మాత్రం?

జ: మన తారలందరికన్నా పదేళ్ళు చిన్నవాణ్నే. ఏం? ఎందుకు? ఎవరడిగారు మిమ్మల్ని?


ఎన్. నాగేశ్వర్రావు-విజయవాడ.

ప్ర: అఖండుడు చిత్రంలో కృష్ణ "యమ"పాత్ర ధరించినప్పుడు మాట్లాడిన మాటలు ఎవరివి?

జ: ఆ యముడివే!

ప్ర: కాగడా సంవత్సరచందా ఎంత? మొట్టమొదట ఎంత పంపించవలెను?

జ: సంవత్సర చందా 12 రూపాయలు. మొట్ట మొదట పైపా తక్కువ కాకుండా పంపించవలయును.



"చెయ్యి చాలా బాగుంది. హీరో అయే లక్షణాలున్నాయి. వచ్చిన చిక్కల్లా జేబులో డబ్బుంటే ఆగదు. దీపం వుండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. నీ చేతిలో యిద్దరు ముగ్గురు ఆడపిల్లలున్నట్టు కనబడుతోంది. వాళ్ళజన్మకు తారలుకారు గాని అడ్డం పెట్టుకుని బాగా సంపాదించు. ముందు కారుకొను. వాహనయోగం వుంది. అదుంటే క్రమంగా స్టేటస్ పెరుగుతుంది. వేషాలూ వస్తాయి. తిట్టేవాళ్ళని వుండనియ్. పొగడ్డానికీ చాలామంది చేరతారప్పుడు...."

ఎ. చిట్టిబాబు-విశాఖ.

ప్ర: కృష్ణను అభిమానిస్తున్నందుకు మీకు కృష్ణ ఎంత యిస్తున్నాడు?

జ. యీ పదిహేనేళ్ళుగా నా అభిమానాన్ని పొందిన వాళ్ళంతా ఎంత యిచ్చారో అంతే! కృష్ణకు యివ్వగలిగిన రోజులు బాగావస్తే ఆనాడు మనం ఎవరమో తెలియనే తెలియదని తప్పుకోవచ్చు కూడా. ఇది సినిమా లోకం బాబూ. అలాటి భ్రమలు పెట్టుకోకండి!

ధర్మపురి-విజయవాడ.

ప్ర: "అదృష్టదేవత" విడుదలవాయిదాలు పడుతుండడానికి కారణం?

జ: పీటూరి దురదృష్టం.

ఎస్. ఆర్. అవధాని-తణుకు.

ప్ర: సరోజాదేవి శ్రీహర్షను చేసుకోవడానికి ముందే ఆమెకు ఒక కూతురు వుంది అని ఒక తమిళ పత్రిక వ్రాసింది నిజమేనా?

జ: అబద్ధం. పెళ్ళికాకముందు తారలకుండేవాళ్ళు చెల్లెళ్ళు అనబడతారుగాని కూతుళ్ళు కారు! కూతురుచేత "అక్కా" అని పిలిపించుకునే తల్లులు కూడా మనకున్నారు యీ పరిశ్రమలో!


ప్ర: "సప్త స్వరాలు"లో కాంతారావుకేం మిగిలినట్టు?

జ: అప్పులు!

ప్ర: ఇప్పుడు కాంతారావు తీస్తున్న కథ క్రిష్టియన్స్‌కు సంబంధించినదని విన్నాను. ఎందుకు ఆ మతానికి చెందిన కథ ఎన్నుకున్నట్టు?

జ: హిందువులకు అక్కర్లేని సప్త స్వరాల జోలికి మరి పోకూడదనుకున్నాడు. ప్రేమకి ప్రాణం యిచ్చే క్రిష్టియన్స్ మెరుగనుకున్నాడు. క్రిష్టియన్ గరల్స్ ఎంత పిటపిట లాడుతూ వుంటారో అంత కమ్మగానూ ప్రేమిస్తారు అసలంటూ ప్రేమలో పడితే. నికలే పెరిసీ రూబి, నికిలే పెరిసినుశీల యిలా నాకూ వుండేవారు షూరైన ఫ్రెండ్స్. మరచిపోలేం. అలాగే ఎక్కడో గట్టి దెబ్బతిని వుంటాడు కాంతారావు. మర్చిపోలేక సినిమా తీస్తున్నాడు డబ్బుంది గనుక. నేనేం చెయ్యగలన్నా చెప్పండి!

ప్ర: సూర్యకాంతానికి వివాహం అయిందా? మావూరి కరణంగారు మాటొచ్చినప్పుడల్లా అడుగుతారు!



"....దేనికి ఏ తొడుగు కావలసినా యిక్కడ దొరుకుతుంది. సిటీల్లో యిప్పుడన్నీ యివే....ఇది చూడండి. తాకిడికి తట్టుకోవచ్చు. సినిమా హాల్లో కుర్చీలనుండే నల్లుల బారినుండి తప్పించుకోవచ్చు. పైకి ఒరిజనల్‌గా కనుపిస్తుంది...."

చర్చావేదిక



పైకి వచ్చిన తర్వాత అలా ఎత్తి చూపించకపోతే తారకాదని యింక పైకి రాదనీ లెక్క వేసుకోవచ్చు. వయస్సు చిన్నదైనా లోకాన్ని అంచనా వేసుకోవడంలో విజయలలితకు అనుభవం జాస్తీ. "అందరికీ మొనగాడు"లో యీ చూపించేది ఎవరికో ఆ చిత్రం చూస్తేగాని తెలియదు. ఏమైనా ఒక్కటి ఒప్పుకోగలం యిది చూశాక. యీవిడతో తలబడి గెలవడం ఎవరికీ మాటలు కాదు.

ఆహా! సినారె!

కాగడాశర్మగార్కి,

15-12-70 కాగడాను 50 పైసలన్నా ఎంతో ఆనందముగా కొన్నాను. ఎన్నో వింతవింత హెడ్‌లైన్సుతో వెలసిన మీ పత్రికను చదివి చాలా ఆనందించాను. కాని "ఆహా సినారె అంతా పదాలజోరె" అన్న శీర్షిక చదివి ఎంతగానో బాధపడ్డాను. ఎవరో దిగంబర కవుల కోవకు చెందిన కొందరు ప్రబుద్ధులు ఆయన సాహిత్యము మీద జీవితము మీద సరిగ్గా తన అభిప్రాయాన్ని తెలియజేయలేదన్న నెపంతో, ఏర్చి కూర్చి ఒక వ్యాసాన్ని వ్రాసి, ఆయన మీద తమకున్న ఈర్ష్యను వెల్లడించుకుంటే సహజ కవులయిన మీరుకూడా ఆ వ్యాసాన్ని నిష్పక్షపాత పత్రిక అయిన కాగడాలో ప్రచురించడం యావత్ విద్యార్థి లోకాన్ని కలచివేసింది.

నారాయణరెడ్డిగారు సహజ కవులు. వారి కవిత్వం తీరేవేరు. ఎదుటివారిని మాటల మంత్రజాలములో ముంచగల సమర్థుడాయన. ఆ కాస్సేపయినా శ్రోతలను గగనసీమలో విహరింప చేయగలడు. ఆ వాక్ చాతుర్యము ఆయనకుంది. అలాంటి సమర్థుణ్ణి పట్టుకుని "వృత్తబోరే" అన్నారంటే వాడెవడో మనిషికాడు యంత్రమై యుండవచ్చు.

కవి అయినవాడు దరిద్రాన్ని, రక్తాన్ని, రాబందులను, విప్లవాన్ని, వినాశనాన్ని గూర్చే వ్రాయలనే నియమము లేదు. అభ్యుదయ కవులుగా పేరుగన్న మహా కవులే మందుకొట్టి మూలపడి మూల్గుతున్నారు. అదిగాక సినారె ఎన్నడు "నేను అభ్యుదయ కవిని, సమాజ అభ్యుదయానికే నేను రాస్తున్నాను, జీవిస్తున్నాను" అని వ్రాయలేదు. చెప్పుకోను లేదు.

అభిప్రాయ వైరుధ్యాలలోను వాద ప్రతివాదాలలోను కల్పించుకోవడం తనకు యిష్టంలేదనే "ఎందుకు" అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు ఆయన. ఒక కవి ఎందుకు రాస్తున్నాడు, ఆయన అభిప్రాయమేమి అనే ప్రశ్నలు అడిగి తెలుసుకునేకంటే ఆ కవి వ్రాసే రచనలనుంచిగాని, అతను జీవించే తీరునుబట్టిగాని గ్రహించవచ్చును.

"ఆలోచన అనుభూతి సున్న. పూలు లేని కాడలు వారిమాటలు" అని తేలికగా వ్రాశారు. కాని నాగేశ్వరరావు రామారావు వచ్చే సభలకు ఎంతమంది జనం వస్తారో కేవలం వారిమాటలు వినడానికి ఆయన పాల్గొనే సభలకు అంతజనం వస్తారు. దానినిబట్టి గ్రహించుకోవచ్చును. వారి మాటలు పూలులేని కాడలో, ముద్దుల మూటలో శ్రీశ్రీ అంతవాడే!

"ఆహా సినారె
అన్నింట్లో హుషారే"

అని మెచ్చుకున్నాడే? శ్రీశ్రీ కన్న అభ్యుదయవాదులా ఆ పలువురు విద్యార్థులు?

కేవలం యువతరాన్ని తీవ్రపదజాలంతో ఆవేశపరచి ఏం చేయాలో అర్థంగానీయక విప్లవాన్ని రేకెత్తించి వినాశనానికి దారి తీయించడమే వారి దృష్టిలో అభ్యుదయానికి అర్థమయితే అలాంటి కోవకు చెందినవాడు కాడు సినారె. కాలేదుకూడా. విజయదశమి నాటిరాత్రి రేడియోలో ఆయన చదివిన వ్యాసాన్ని మన అభ్యుదయ కవులు విననట్లున్నారు. అది వినివుంటే తెలిసియుండేది నారాయణ రెడ్డిగారి అభ్యుదయం. అతను విపులంగా అరటిపండు ఒలచి చేతిలో పెట్టినట్లు విప్పిచెప్పిన భాషా సమస్య గురించి కిట్టనివారు కొందరు దూషించినంతమాత్రంలో నారాయణరెడ్డిగారి కీర్తి ప్రతిష్ఠలు భంగపడవు అని మనవి చేస్తున్నాను.

— డి. ఎస్. రెడ్డి, యల్.యల్.బి. ఫైనల్
హైదరాబాద్.



మగవాడు సహజంగా అందగత్తెను కోరుకుంటాడు. ఆడదానికి కావలసింది కేవలం అది కాదు. అందుకు ఎన్నో కారణాలుంటాయి. పొంకాల సుందరి సంధ్యారాణి ఎందుకు రాజుబాబు చేతుల్లో పడిందో ఆ కారణాలు సంజీవినీవారి "ప్రేమ జీవులు" చూస్తే తప్ప చెప్పలేం.

అభినందనలు

"సింపతీ ఈజ్‌నెవర్ వేస్టెడ్ ఎక్సప్టయుహావ్‌యిట్‌టు యువర్‌సెల్ఫ్" అన్నాడు ఒక మహా మేధావి. శ్రీ శర్మగారు ఆ మేధావి మహత్తర భావాన్ని ఆ చరణలో చూపెట్టారు. కృష్ణకుమారిని అన్ని పత్రికలూ విస్మరించాయి. ఆమె న్యూస్‌ను ఏ పత్రికా వేయ్యడంలేదు. కృష్ణకుమారికి చెందిన స్టేట్‌మెంట్ కాగడాలో ప్రచురించిన కారణంగా శ్రీ శర్మగారు మనోబలంతో ప్రజల అండతో ఎటువంటి విషమ పరిస్థితులను ఎదుర్కొన్నారో సర్వ జనవిదితమే! దేశంలో గొప్ప సంచలాన్ని కల్గించిందా సంఘటన! తనపట్ల ఎంత దారుణంగా ప్రవర్తించినా కృష్ణకుమారి పట్ల సానుభూతి చూపి ఆమెకు చెందిన వార్తలను కాగడాలో వెయ్యడం శ్రీ శర్మగారి విశాలహృదయానికి తార్కాణం. కాగడా ఔన్నత్యం శ్రీ శర్మగారి మానవత్వం నేడు బాగా అవగాహన అయింది ఆంధ్రులకు, సినిమా ప్రముఖులకు! హృదయ రహితంగా వ్యవహరించిన వారి పట్ల క్షమాదృష్టి సారించగల మంచి హృదయం నేటి సమాజంలో ఎందరి కుంది? హార్టికం గ్రాట్యులేషన్స్ డియర్ శర్మాజీ! ఏమైనా సర్వేజనాః సుఖినోభవంతు అనుకోవడం అందరికీ లక్ష్యం. ఆ దృష్టితోనే తిరిగి కృష్ణకుమారి తెరపై నిలబడడానికి సర్వులూ ప్రోత్సాహ మిస్తారని గతం మరచి పోతారని ఆశిద్దాం. గత సంచిక కాగడాలో శ్రీ శర్మగారి అమూల్యమైన యీ మాటలు కలకాలం మాగుండెల్లో నిలుస్తాయి.

చందు సాంబసదాశివరావు, గుంటూరు.

విచిత్ర దాంపత్యం

"పసిడి మనసులు" యిచ్చిన వూపుతో ఉషశ్రీ అధినేత శ్రీ చిన్నపరెడ్డి రెండవ చిత్రంకూడా దాదాపు పూర్తిచేశారు. యీ చిత్రం పేరు "విచిత్ర దాంపత్యం" శోభన్‌బాబు గుమ్మడి సావిత్రి విజయనిర్మల వగైరా యిందులో పాత్రధారులు. శ్రీ చంద్రశేఖర రెడ్డి దర్శకులు. అశ్వద్ధామ సంగీతం. విడుదలకు సిద్ధమౌతున్న చిత్రాల్లో యిదొకటి.

KAGADA 1-1-71 R. N. 8223/57 Regd. No. M. 7567
THE LARGEST CIRCULATED TELUGUFILM FORTNIGHTLY

కాగడా

కంప్లీట్ కలర్!

కృష్ణ నిర్ణయం:

భయంకరమైన రాజస్థాన్ ధార్ డెజర్ట్సులోనూ మహారణ్యాల్లోనూ హిమవత్ పర్వత శిఖరాగ్రాలలోనూ కృష్ణ ప్రారంభిస్తున్న సాహసిక గాథ మొత్తం చిత్రం పూర్తి రంగుల్లో నిర్మించడానికి సన్నాహాలు పూర్తిచేశారు. జనవరి 10 న ప్రారంభమౌతున్న యీ చిత్రం ఏప్రిల్ నాటికి విడుదలకు రెడీ అవుతుంది. కృష్ణ విజయనిర్మల నాగభూషణం వగైరా నటీనటులందరూ జనవరిలో యిన్‌డోర్ పని పూర్తిచేసుకుని ఫిబ్రవరిలో ధార్‌కు బయలుదేరి వెడతారు. సంగీతం ఆదినారాయణరావ్. దర్శకులు శ్రీ కె. ఎస్. ఆర్. దాసు.



Edited and Published by K.Kameswara Sarma at No.13, Sivaji St., Madras-17. and Printed by B.V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, NegeswaraRao Road, Madras-17.